RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:136 SUNDAY ,OCTOBER 25 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :136 ఆదివారం, అక్టోబర్ 25, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



తెలంగాణలోని రిజర్వాయర్లలో 20 శాతం కూడా నీటి నిల్వలు లేవు

ఈ పరిస్థితుల్లో నీటిని విద్యుత్ను పొదుపుగా వాడుకోవాలన్నారు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: వచ్చే 4 నెలలు సాగుకు చుక్కనీరు కూడా దొరికే అవకాశాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు సూచించారు. తాగునీటి అవసరాలు తీర్చుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదన్నారు. ఇది క్యాన్సర్‌లాంటి నిజమని ముందే ప్రజలకు చెప్పడం మంచిదని అన్నారు. వచ్చే పది నెలలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి రాబోతోందని అన్నారు. ఎల్‌నినో వల్ల మిగతా2లో

తెలుగు రాష్ట్రాలపై ఎల్‌నినో పంజా..!

ముందుంది ముంచుకొచ్చే ముప్పా..?

వానలు కరువై.. రైతన్నకు కన్నీళ్లే మిగిలేనా?

పంటలకు పొంచి ఉన్న ప్రమాదం..!

తాగునీటి భద్రతపై ఆందోళన.. జలవనరుల నిర్వహణే కీలకం



తెలంగాణ పత్రిక ప్రత్యేక విశ్లేషణ :ఆకాశం వైపు ఆశగా చూసే రైతన్న కళ్లలో ఆందోళన కనిపిస్తోంది. పొలాల్లో పచ్చగా ఉండాల్సిన పంటలు నీటి కోసం ఎదురుచూస్తున్నాయి. చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తగ్గుతుండగా, భూగర్భ జలాలపైనా ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు ఎండల తీవ్రత, వర్షాల విరామం, సాగునీటి అవసరాలు వ్యవసాయ రంగాన్ని సవాల్ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంపై నెలకొన్న ఆందోళనలు తెలుగు రాష్ట్రాల ప్రజలను కలవరపెడుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాల ప్రభావం ఒక్కరోజులో కనిపించకపోవచ్చు. కానీ వర్షాలు సకాలంలో కురవకపోతే దాని ప్రభావం పంటల నుంచి మిగతా2లో



కేటీఆర్ విజన్ సూపర్

సాంకేతిక విప్లవానికి దిక్సూచిగా కేటీఆర్..

ఏఐని చూసి భయపడొద్దు..

అవకాశాలను అందిపుచ్చుకోండి: కేటీఆర్ పిలుపు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:
నవ సమాజ నిర్మాణంలో, డిజిటల్ యుగంలో మారుతున్న సాంకేతిక విప్లవానికి అనుగుణంగా తెలంగాణను ప్రపంచ వేదికపై నిలిపిన ఘనత, అసాధారణ దూరదృష్టి కలిగిన నాయకుడు కేటీఆర్‌కే దక్కుతుంది. నూతన సాంకేతికత అనగానే భయాందోళనలు వ్యక్తమయ్యే వేళ, యువతకు దిశానిర్దేశం చేస్తూ, భరోసా కల్పిస్తూ అడుగులు వేయడంలో ఆయన మిగతా2లో

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులన్నీ సమష్టిగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:
పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రెండు స్థానాలను గెలుచుకోవాలని ఆదేశించారు. అభ్యర్థుల ఎంపికపై పార్టీ హైకమాండ్ నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిలను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను ఎదుర్కొనేలా కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని 2లో

సూపర్ ఎల్‌నినో ముప్పు.. నీటిని పొదుపుగా వాడండి




ఖమ్మం, అక్టోబర్ 24:
సూపర్ ఎల్‌నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చింతకాని మండలం కొదుమూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని కోరారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా మిగతా2లో



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

తెలంగాణ పత్రిక ప్రతినిధి :జర్నలిస్టులకు ఇళ్లస్థలాలపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం కీలక ప్రకటన చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల సాకారం చేస్తామని.. వారికి ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. న్యాయపరమైన చిక్కులు లేని విధంగా స్థలాలను కేటాయిస్తామని 2లో

కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్



- కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష
- నిధుల రికవరీ, వినియోగం వేగవంతం చేయాలని ఆదేశం
- కేంద్ర అధికారులతో సమన్వయం పెంచుకోవాలని సూచన
- అవసరమైతే కేంద్ర కార్యదర్శులతో తానే చర్చిస్తానని వెల్లడి


కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.

2

సివిల్స్ కోచింగ్ విద్యార్థులకు అండగా తెలంగాణ ప్రభుత్వం..

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల స్టైఫండ్ రూ. 7 వేలకి పెంపు

పుస్తకాల ఫండ్ రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు రెట్టింపు



సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న బీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లోని సైదాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న 100 మంది అభ్యర్థులకు అందించే ఆర్థిక సాయాన్ని గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.



శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రూ.1.56 కోట్ల విదేశీ కరెన్సీ సీజ్..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు భారీగా విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. విమానాశ్రయంలో నిర్వహించిన తనిఖీలలో భాగంగా అక్రమంగా తరలిస్తున్న దాదాపు రూ. 1.56 కోట్ల విలువైన విదేశీ కరెన్సీని అధికారులు సీజ్ చేశారు. బ్యాగుల్లో గుట్టుచప్పుడు కాకుండా దాచి తరలించేందుకు యత్నించిన విదేశీ కరెన్సీని కస్టమ్స్ తనిఖీ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన అధికారులు, కరెన్సీతో పట్టుబడిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని సమగ్ర విచారణ జరుపుతున్నారు.

ఎల్‌నినో నేపథ్యంలో వీబీ-జీ రామ్‌జీ పై

మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమావేశం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఎల్‌నినో నేపథ్యంలో మంత్రి సీతక్క వీబీ-జీ రామ్‌జీ పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కరవు ప్రభావ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు, రైతు కూలీలకు ఉపాధి కల్పించించేందుకు ఎనిమిది నెలల వరకు ఉపాధి పనులకు సంబంధించి కార్యాచరణను రూపొందించాలని మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

తెలంగాణలోని రిజర్వాయర్లలో 20 శాతం కూడా నీటి నిల్వలు లేవు

వచ్చే 4 నెలలు సాగుకు చుక్కనీరు కూడా దొరికే అవకాశాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు సూచించారు. తాగునీటి అవసరాలు తీర్చుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదన్నారు. ఇది క్యాన్సర్‌లాంటి నిజమని ముందే ప్రజలకు చెప్పడం మంచిదని అన్నారు. వచ్చే పది నెలలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి రాబోతోందని అన్నారు. ఎల్‌నినో వల్ల కరవు పరిస్థితులపై ప్రజలకు సరిగ్గా వివరించకపోతే తాము రాజకీయంగా దెబ్బతింటామని తేల్చి చెప్పారు. వాస్తవాలు చెప్పకపోతే బీఆర్ఎస్ నేతల చేసే ప్రచారాన్నే జనం నమ్ముతారని అన్నారు. తాగడానికే నీళ్లు దొరకని పరిస్థితుల్లో ఇక వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేమన్నారు. యాసంగి పంటలను వేయొద్దని తెలంగాణ రైతాంగాన్ని కోరారు. ఏసీల వాడకాన్ని ప్రజలు తగ్గించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. గడ్డుకాలం రాబోతున్న పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టే ఓపిక తమ నేతలకు ఉండట్లేదని ఆక్షేపించారు. ఎక్కువ ధర పెట్టి కొందామన్నా విద్యుత్ దొరకట్లేదన్నారు. కరెంట్ విషయంలో పొదుపు మంత్రం పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆఫీసుల్లో పగలు లైట్లు వేయొద్దని కోరారు. ప్రస్తుతం సాగు నీరే లేనప్పుడు వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడం అసాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రిజర్వాయర్లలో 20 శాతం కూడా నీటి నిల్వలు లేవన్న ఆయన కృష్ణా జలాల్లో 200 టీఎంసీలు కూడా లేవని చెప్పారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రాబోయే 8 నుంచి 10 నెలలు కరవును ఎదుర్కొవాలన్నారు. మూడు నెలల క్రితం ఎల్‌నినో ప్రభావం పెద్దగా లేకపోవడంతో వానాకాలం పంటల నుంచి బయటపడ్డామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది 20 వేల మెగావాట్లకు పైగా విద్యుత్ వినియోగం జరిగిందని అన్నారు. కరవుపై 6 నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్న ఆయన ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతో బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. 100కు పైగా దేశాలపై ఎల్‌నినో ప్రభావం ఉందన్న ఆయన మహారాష్ట్ర లాంటి అభివృద్ధి చెందిన రాష్ట్రంలో కూడా నీటి ఎద్దడి ఉందని గుర్తుచేశారు. మహారాష్ట్రలో 20 శాతం తక్కువ నీటిని వాడాలని నిర్ణయించారని తెలిపారు. మరో 8 నెలల పాటు ఎండల తీవ్రతగా ఉంటుందని చెప్పారు. ఎండల తీవ్రతకు ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా కరవును ఎదుర్కోలేమని స్పష్టం చేశారు. "ప్రపంచంలోనే చాలా దేశాలకు కరవు వచ్చింది. ఈ సమయంలో ఎండ వేడి విపరీతంగా పెరుగుతుంది. నీరు అందుబాటులో ఉండదు. తాగునీరు, సాగునీరు ఎప్పుడైతే తగ్గుతుందో విద్యుత్ వినియోగం మరింత పెరుగుతుంది" - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అంతకుముందు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఎల్‌నినో ప్రభావం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, కీలక నేతలు పాల్గొన్నారు. 2 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునేలా సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. తుమ్మిడిహెట్టిపై త్వరలోనే మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని సీఎం రేవంత్ తెలిపారు.

తెలుగు రాష్ట్రాలపై ఎల్‌నినో పంజా..!

భూగర్భ జలాలపైనా ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు ఎండల తీవ్రత, వర్షాల విరామం, సాగునీటి అవసరాలు వ్యవసాయ రంగాన్ని సవాల్ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంపై నెలకొన్న ఆందోళనలు తెలుగు రాష్ట్రాల ప్రజలను కలవరపెడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల ప్రభావం ఒక్కరోజులో కనిపించకపోవచ్చు. కానీ వర్షాలు సకాలంలో కురవకపోతే దాని ప్రభావం పంటల నుంచి తాగునీటి వరకు, రైతుల ఆదాయం నుంచి నిత్యావసరాల ధరల వరకు విస్తరించే ప్రమాదం ఉంది. అందుకే ఎల్‌నినో పరిస్థితులను కేవలం వాతావరణ సమస్యగా కాకుండా వ్యవసాయం, నీటి నిర్వహణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు సంబంధించిన కీలక అంశంగా చూడాల్సిన అవసరం ఉంది. పసిఫిక్ మహాసముద్రంలోని భూమధ్యరేఖా ప్రాంతంలో సముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే వేడెక్కే వాతావరణ దృగ్విషయాన్ని ఎల్‌నినో అంటారు. ఈ మార్పు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ ప్రసరణపై ప్రభావం చూపుతుంది. భారతదేశంలో నైరుతి రుతుపవనాల బలంపై కూడా దీని ప్రభావం ఉండే అవకాశం ఉంది. అయితే ఎల్‌నినో ఏర్పడిందంటే దేశమంతటా కచ్చితంగా కరువు వస్తుందని చెప్పలేం. వర్షపాతం ప్రాంతాన్ని బట్టి, వాతావరణ వ్యవస్థల కదలికలను బట్టి మారుతుంది. నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా నమోదు కావాల్సిన వర్షపాతంలో లోటు ఏర్పడింది. అక్టోబర్ నెలలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ పరిస్థితి పంటలపై ప్రభావం చూపుతోంది. కొన్ని ప్రాంతాల్లో రైతులు నిలువ ఉన్న వరి పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంట చేతికొచ్చే వరకు ప్రతి దశలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు వర్షాల లోటు తీవ్ర సమస్యగా మారుతుంది. పొలాల్లో నీటి తేమ తగ్గితే మొక్కల పెరుగుదల మందగించవచ్చు. పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు కూడా వర్షాభావ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తూనే పశువులకు నీరు, పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తులో వచ్చే ప్రవాహాల అంచనాలను పరిశీలిస్తూ ఎక్కడ ఎంత నీటిని విడుదల చేయాలనే అంశంలో శాస్త్రీయ ప్రణాళిక అవసరం. చెరువులు, కుంటల్లో పూడికతీత, వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షం అనేది కేవలం ఆకాశం నుంచి పడే నీరు కాదు. అది రైతు పంటకు ప్రాణం, పశువులకు ఆధారం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం. వాన కోసం ఎదురు చూడటం రైతు విధి కావచ్చు, కానీ వానలు తగ్గినప్పుడు రైతును ఆదుకోవడం, ప్రతి చుక్క నీటిని కాపాడటం సమాజం మరియు ప్రభుత్వం ఉమ్మడి బాధ్యత...

కేటీఆర్ విజన్ సూపర్. సాంకేతిక విప్లవానికి దిక్సూచిగా కేటీఆర్..

తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉద్యోగాలు హరించే భూతంలా కాకుండా, నవ యుగానికి సరికొత్త అవకాశాలను సృష్టించే దివ్యౌషధంగా చూడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువతకు స్పష్టమైన పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ ద్వారానైపుణ్యాలను పెంపొందించుకుంటూ ప్రపంచ పోటీలో ముందంజలో నిలవాలని ఆయన నూరిపోశారు. శనివారం హైదరాబాద్‌లో ప్రసిద్ధ డేటా, ఏఐ, ఇన్నోవేషన్ సంస్థ 'రాండమ్ ట్రీస్' భారతదేశ ప్రధాన కార్యాలయాన్ని కేటీఆర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన తీరు, ఐటీ రంగానికి తెలంగాణ అందించిన ఊపిరిని, యువత భవిష్యత్తు పట్ల ఆయనకున్న అపరిమితమైన కట్టుబాటును మరోసారి ఆవిష్కరించింది. ప్రతి సాంకేతిక మార్పు ప్రారంభంలో కొన్ని అనుమానాలను రేకెత్తించినప్పటికీ, కాలక్రమేణా అదే విప్లవాత్మక పురోగతికి బాటలు వేసిందని కేటీఆర్ వివరించారు. గతంలో బ్యాంకింగ్ రంగంలో కంప్యూటర్ల ప్రవేశాన్ని వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేస్తూ, మార్పును ఆహ్వానించి భాగస్వాములు కావడమే ప్రగతికి అసలైన సోపానమని చెప్పారు. సాంకేతికతను భయపెట్టే సాధనంగా కాకుండా, ప్రజా సంక్షేమానికి ఉపాధి కల్పనకు వినియోగపడేలా ప్రభుత్వాలు, సంస్థలు అడుగులు వేయాలని సూచించారు. ప్రైవేట్ రంగమే అత్యధిక ఉపాధి కల్పనకు వేదికని స్పష్టం చేస్తూ, నాణ్యమైన రహదారులు, విద్యుత్, రవాణా, శాంతిభద్రతల వంటి మౌలిక వసతులు కల్పించడం ద్వారాలే పెట్టుబడులను ఆకర్షించవచ్చని మార్గదర్శనం చేశారు. గత పదేళ్లలో హైదరాబాద్‌ను కేవలం ఐటీ సేవలకే కాక, ప్రపంచస్థాయి ఏఐ పరిశోధనలు, డేటా సైన్స్ ఉత్పత్తుల అభివృద్ధికి రాజధానిగా తీర్చిదిద్దేందుకు తాము చేసిన కృషిని ఉదహరించారు. సిరిసిల్లలో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'సాగు-బాగు' ప్రాజెక్టు ద్వారా పంట తెగుళ్లను ఏఐ పరిజ్ఞానంతో గుర్తించి రైతులకు అందించిన ఫలాలను ప్రస్తావిస్తూ, సాంకేతికత సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపాలన్న తన అద్భుత ఆలోచనను పంచుకున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలలో ఆధునిక సాంకేతికతను జోడించినప్పుడే సమాజం సర్వోతోముఖాభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్ వంటి యాప్‌లు కొత్త వ్యాపార నమూనాలను తెచ్చినట్లే, ఏఐ ఆధారిత స్టార్టప్‌లు రాబోయే రోజుల్లో యువతకు అపార ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రగతి ప్రస్థానంలో ఆలోచిస్తూ, హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ హబ్‌గా నిలిపేందుకు కేటీఆర్ చూపుతున్న దూరదృష్టి, నవతరం యువతకు నిజమైన స్ఫూర్తిప్రదాతగా నిలుస్తోంది.

సూపర్ ఎల్‌నినో ముప్పు.. నీటిని పొదుపుగా వాడండి

వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని కోరారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార పదార్థాల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కరోనా సమయంలో సమష్టిగా స్పందించినట్టే.. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కూడా ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ కూడా పెరిగే అవకాశం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023లో 15,493 మెగావాట్లుగా ఉండగా, 2026 నాటికి 20,018 మెగావాట్లకు చేరిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో నిరంతరాయంగా సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లలో సుమారు 15 లక్షల పంపుసెట్లకు భూగర్భజలాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. భూగర్భజలాలు లేని ప్రాంతాల్లో మోటార్లను ఉపయోగించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వనరులను నిర్లక్ష్యంగా వినియోగిస్తే భవిష్యత్తులో తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిధుల విడుదలకు అవసరమైన పరిపాలనాపరమైన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శులతో నిరంతరం సమన్వయం సాధించడం ద్వారా నిధుల విడుదలలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో తానే స్వయంగా చర్చిస్తానని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనాలను పొందడమే లక్ష్యంగా ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు మహేశ్ దత్ ఎక్కా, దాన కిశోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులన్నీ సమష్టిగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు..

సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిలను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను ఎదుర్కొనేలా కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడూ కొత్తగా ఓటు నమోదు చేసుకునేలా చూడాలని, హక్కు ఉన్న ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేయించడాన్ని బాధ్యతగా స్వీకరించాలని ఆదేశించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మనల్ని దెబ్బకొట్టడానికి చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాయని, ఈ గెలుపును పార్టీ విజయంగా భావించి ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

న్యాయపరమైన చిక్కులు లేని విధంగా స్థలాలను కేటాయిస్తామని స్పష్టం చేశారు. నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్లస్థలాలు అందిస్తామని చెప్పుకొచ్చారు. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఇళ్లస్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో పలుమార్లు ఈ విషయంపై చర్చించామని మంత్రి పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అంశంపై సమీక్షిస్తున్నామని అన్నారు. గతంలో న్యాయపరమైన చిక్కులతో స్థలాల ప్రక్రియ నిలిచిపోయిందని ప్రస్తావించారు. 2008లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూముల కేటాయింపునకు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌తో ఇళ్ల స్థలాల ప్రక్రియ నిలిచిపోయిందని వెల్లడించారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు. 2024 సెప్టెంబర్ 8వ తేదీన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి భూమి అప్పగించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

సివిల్స్ కోచింగ్ విద్యార్థులకు అండగా తెలంగాణ ప్రభుత్వం..

సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న బీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లోని సైదాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న 100 మంది అభ్యర్థులకు అందించే ఆర్థిక సాయాన్ని గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. పెంచిన మొత్తాలను వచ్చే నెల నుంచే అమలు చేయనున్నట్లు ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇప్పటివరకు నెలకు రూ.5,000గా ఉన్న స్టైఫండ్‌ను రూ.7,000కు పెంచారు. అదేవిధంగా, పుస్తకాల కొనుగోలు కోసం ఒకేసారి ఇచ్చే బుక్ ఫండ్‌ను రూ.5,000 నుంచి ఏకంగా రూ.10,000కు రెట్టింపు చేశారు. ఈ పెంచిన మొత్తాలను విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.

ఎల్‌నినో నేపథ్యంలో వీబీ-జీ రామ్‌జీ పై మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమావేశం

ఎల్‌నినో నేపథ్యంలో మంత్రి సీతక్క వీబీ-జీ రామ్‌జీ పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కరవు ప్రభావ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు, రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు ఎనిమిది నెలల వరకు ఉపాధి పనులకు సంబంధించి కార్యాచరణను రూపొందించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. 'కరవు నేపథ్యంలో చిన్న రైతులు సైతం ఉపాధి హామీ పనులవైపు వచ్చే అవకాశమున్న కారణంగా.. ప్రతి రెండు నెలలకు ఒక కార్యాచరణ చొప్పున ఎనిమిది నెలల వరకు ప్రణాళిక సిద్ధం చేయాలి. గ్రామాభివృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యంగా పనులను గుర్తించాలి. గుర్తించిన 318 రకాల పనుల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా 50 రకాల పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. అక్టోబర్ 29 లేదా 30 నాటికి మండలస్థాయి కమిటీల ఆధ్వర్యంలో ప్రణాళికలు పూర్తి చేయాలి. నవంబర్ 1 నుంచి ఉపాధి హామీ పనులు ప్రారంభించేందుకు సిద్ధం కావాలి. సీజన్ల, నెలలు, కాలాలు, ప్రాంతాల వారీగా పనులు, పని దినాలను విభజించుకుని కార్యాచరణ రూపొందించాలి. స్థానిక పరిస్థితులు, వాతావరణం, కూలీల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పనులు చేపట్టాలి. కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలల ప్రహరీ గోడలు, గ్రామ సంఘాల భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలి. సౌర విద్యుత్ సంబంధిత పనులను కూడా గుర్తించాలి. నిధులు పూర్తిగా వినియోగించుకోవాలి. ఉపాధి పనుల ప్రణాళిక, అమలులో సర్పంచులను భాగస్వాములను చేయాలి. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమన్వయంతో కూలీల భాగస్వామ్యం పెంచాలి. ముఖ్యమంత్రి సూచనల మేరకు కాలువల మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలి. గిరిజన ప్రాంతాల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఉపాధి పనులను పెంచాలి. గ్రామాలకు శాశ్వత ఆస్తులు సమకూరేలా ఉపాధి పనులు చేపట్టాలి. మండల సమన్వయ కమిటీల ద్వారా ప్రాధాన్యతా పనులను గుర్తించి అమలు చేయాలి. ఒకేసారి అన్ని పనులు పూర్తి చేయకుండా ఏడాది పొడవునా ఉపాధి లభించేలా ప్రణాళికలు ఉండాలి. ఐటీడీఏల పరిధిలో 7 శాతం వర్క్ షేర్‌కు అనుగుణంగా పనులను గుర్తించాలి. ఉపాధి పనుల ఎంపిక నుంచి అమలు వరకు స్పష్టమైన టైమ్‌టేబుల్ పాటించాలి' అని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

-యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

-మండల వ్యవసాయ అధికారి రాజు

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం, నీటి వనరుల లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వాతావరణం, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాలపై ఆధారపడి సాగు చేసే రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకోకుండా అధిక నీటి అవసరమయ్యే వరి పంటను సాగు చేయడం వల్ల పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. వరి పంటకు అధిక నీరు అవసరమవుతుంది. నీటి వనరుల్లో తగినంత నీరు అందుబాటులో లేకపోతే పంట చివరి దశల్లో నీటి కొరత ఏర్పడి దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల నీటి భరోసా లేని భూముల్లో వరి సాగును నివారించి, తక్కువ నీటితో పండే శనగ, పెసర, మినుము, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులు తమ భూమి స్వభావం, నేలలో తేమ, విత్తే సమయం, నీటి లభ్యతను బట్టి పంటను ఎంపిక చేసుకోవాలి. ఆరుతడి పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, అధిక పెట్టుబడితో పంట నష్టపోయే ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు.

ఆరుతడి పంటల కాలపరిమితి, సాగు విధానం, నీటి అవసరాలు

1. శనగ (Bengal Gram)

– పంట కాలపరిమితి: సుమారు 90--110 రోజులు.

– నేల: నీరు నిల్వ ఉండని, మంచి నీటి పారుదల గల మధ్యస్థ నల్లరేగడి నేలలు అనుకూలం.

– సాగు విధానం: నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు సిఫారసు చేసిన రకాలను విత్తుకోవాలి.



కలుపు నివారణ, సరైన మొక్కల సాంద్రతపై శ్రద్ధ వహించాలి.

– నీటి అవసరం: నేలలో తేమను బట్టి వర్షాధారంగా సాగు చేయవచ్చు. అవసరమైతే పూత, కాయలు ఏర్పడే దశల్లో ఒకటి లేదా రెండు తేలికపాటి తడులు ఇవ్వవచ్చు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

2. పెసర (Green Gram)

– పంట కాలపరిమితి: సుమారు 60--70 రోజులు.

– నేల: తేలికపాటి నుంచి మధ్యస్థ నేలలు, నీరు నిల్వ ఉండని భూములు అనుకూలం.

– సాగు విధానం: స్థానిక పరిస్థితులకు అనువైన, స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోవాలి. విత్తే సమయాన్ని వ్యవసాయ శాఖ సూచనల మేరకు నిర్ణయించాలి.

– నీటి అవసరం: సాధారణంగా తక్కువ నీటితో పండించవచ్చు. నేలలో తేమ సరిపోకపోతే పూత, కాయలు ఏర్పడే దశల్లో అవసరాన్ని బట్టి రక్షక తడి ఇవ్వాలి. అధిక నీటిని నివారించాలి.

3. మినుము (Black Gram)

– పంట కాలపరిమితి: సుమారు 65--80 రోజులు.

– నేల: నీరు నిల్వ ఉండని, తగినంత తేమ కలిగిన నేలలు అనుకూలం.

– సాగు విధానం: అనుకూలమైన రకాలను ఎంచుకొని, సిఫారసు చేసిన విత్తన శుద్ధి పద్ధతులు పాటించాలి. కలుపు నివారణ, చీడపీడల పర్యవేక్షణ చేపట్టాలి.

– నీటి అవసరం: తక్కువ నీటితో సాగు చేయవచ్చు. దీర్ఘకాలిక వర్షాభావం ఏర్పడితే పూత, కాయలు ఏర్పడే దశల్లో అవసరాన్ని బట్టి ఒకటి లేదా రెండు రక్షక తడులు ఇవ్వాలి.

4. పొద్దుతిరుగుడు (Sunflower)

– పంట కాలపరిమితి: సుమారు 90--110



రోజులు.

– నేల: నీరు నిల్వ ఉండని, మంచి నీటి పారుదల గల నేలలు అనుకూలం.

– సాగు విధానం: నాణ్యమైన, స్థానిక పరిస్థితులకు అనువైన విత్తనాలను ఎంచుకొని సరైన దూరంలో విత్తాలి. కలుపు నివారణతో పాటు పంటలో తేమను సంరక్షించాలి.

– నీటి అవసరం: వప్పుధాన్యాలతో పోలిస్తే కొన్ని పరిస్థితుల్లో ఎక్కువ తడులు అవసరం కావచ్చు. నీటి లభ్యతను బట్టి మొలక దశ, పుష్పించే దశ, గింజలు నిండే దశల్లో అవసరమైన నీటిని అందించాలి. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి.

రైతులకు మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి

రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. నీటి లభ్యతపై భరోసా లేని భూముల్లో వరి సాగు చేపట్టి అధిక పెట్టుబడిని ప్రమాదంలోకి నెట్టవద్దు. తక్కువ నీటి అవసరమయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రోత్సహించి, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి. పంట ఎంపికలో మార్కెట్ అవకాశాలు, విత్తనాల లభ్యత, సాగు ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారాం వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

12వ రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె

-ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలి.

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక: అక్టోబర్ 24:

జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె నేటికి 12వ రోజుకు చేరింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో 17 వేల మంది ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయ మైన డిమాండ్ల సాధన కోసం సమ్మె కొనసాగి స్తున్నారు. 12 రోజులుగా ప్రభుత్వం నుండి స్పందన లేదు. తమ సమస్యల పరిష్కారం కోసం రోజుకో విన్నూత్న రీతిలో – ఒంటి కాలిపై నిలబడటం, ప్లకార్డుల ప్రదర్శన, కళ్లకు గంతలు, భిక్షాటన వంటి శాంతియుత నిరసనలు చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకు చర్చలకు ఎటువంటి పిలుపు రాలేదని ఎన్ హెచ్ ఎం జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. ఇది చాలా బాధాకరమని మహిళా ఉద్యోగులు తెలిపారు. మా ప్రధాన డిమాండ్లు: ఉద్యోగాలను క్రమబద్ధీకరించి రెగ్యులరైజ్ ఉద్యోగ భద్రత కల్పించాలి, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి. ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి, పి ఆర్ సి అమలు చేయాలి, 5% వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలి.





అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి, వెంటనే చర్చలకు పిలిచి మా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. చర్చలు జరిగే వరకు మా నిరవధిక సమ్మె శాంతి యుతంగా కొన సాగుతుందని జేఏసీ తెలంగాణ స్పష్టం చేసింది. సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలకు అంతరాయం కలగకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

కోతుల భయంతో పరుగులు.. కిందపడి బాలుడి మృతి!

-దసరా సెలవులకు అమ్మమ్మ ఇంటికి వచ్చి అనంతలోకాలకు.. వల్లాపురంలో విషాదం

సూర్యాపేట ॥ అక్టోబర్ 24 ॥ తెలంగాణ పత్రిక ॥

జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ॥

కోతుల బెడద ఓ బాలుడి మృతికి కారణమైన విషాద ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో చోటుచేసుకుంది. కోతులు వెంబడించడంతో భయపడి పరుగులు తీసిన బాలుడు అదుపుతప్పి కిందపడటంతో మృతి చెందినట్లు సమాచారం. దసరా సెలవుల్లో సరదాగా గడిపేందుకు అమ్మమ్మ ఇంటికి వచ్చిన బాలుడు విగతజీవిగా మారడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

కోతులు వెంబడించడంతో ప్రమాదం

స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. వల్లాపురం గ్రామానికి చెందిన మొక్క వీరబాబు దంపతులు హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. వారి కుమారుడు మొక్క నిశాంత్ గౌడ్ (12) దసరా సెలవుల సందర్భంగా గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. శుక్రవారం అమ్మమ్మ ఇంటి నుంచి అదే గ్రామంలో ఉన్న తమ సొంత ఇంటికి వెళ్తుండగా కోతులు అతడిని వెంబడించాయి. దీంతో భయాందోళనకు గురైన నిశాంత్ వాటి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కిందపడటంతో అతడి కుడికాలి బొటనవేలుకు గాయమైంది.

ఆసుపత్రికి తరలించేలోపే..

బాలుడు కిందపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో నిశాంత్‌ను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. తీవ్ర భయాందోళనకు గురవడం వల్ల గుండె ఆగిపోయి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, బాలుడి మృతికి కచ్చితమైన కారణం తెలియాల్సి ఉంది.

కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు

కూలి పనుల నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్న తల్లిదండ్రులు, దసరా సెలవులకు ఇంటికి వచ్చిన తమ కుమారుడు ఇలా మృత్యువాత పడటంతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఆడుతూ పాడుతూ గడపాల్సిన వయసులో బాలుడు మృతి చెందడంతో వల్లాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని, బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు ఎస్సై తేజస్విని తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు రాశీనగర్ జి హెచ్ ఎస్ విద్యార్థి చింతల సిద్ధార్థ్ ఎంపిక

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24



కరీంనగర్: ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలుర ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాశీనగర్ విద్యార్థి చింతల సిద్ధార్థ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భద్రయ్య, ఫిజికల్ డైరెక్టర్ చిరంజీవి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో సిద్ధార్థ్ పాల్గొననున్నాడు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సిద్ధార్థ్ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు.

జెపల్లి గ్రామానికి చెందిన మహిళకు 48 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 24

కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారంతో జెపల్లి గ్రామ పరిధిలోని నెమలి గుట్ట తండాకు చెందిన రాత్లావత్ రాణి గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన రూ.48,000 విలువైన చెక్కును పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని, ముఖ్యంగా వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం సహకరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెపల్లి గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్, ఉప సర్పంచ్ వంకేశ్వరం మధు, వార్డు సభ్యులు బాషా, నరేష్, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ వంకేశ్వరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన సర్పంచ్

-ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం



తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 24

ఓదెల గ్రామంలో మంచినీటి భావి వద్ద నుండి ఇందుర్తి రవి ఇంటి వరకు ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డును పనులను ప్రారంభించిన సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ గ్రామ అభివృద్ధిలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిని అభివృద్ధి చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్. కొండ్ర లక్ష్మణ్ గోపతి ప్రవీణ్ చింతం స్వామి . సిరిగిరి రాజారాం మరియు గ్రామ ప్రజలు చింతం నారాయణ వెంకటస్వామి ఏం బాడీ రాజయ్య సతీష్ ముద్దసాని రాజయ్య సానం రాయ మల్లు తోపాటు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఆత్మీయ కలయిక. ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన ఉమ్మడి నిజామాబాద్

-జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దపేదర్ రాజు

జుక్కల్ ఆర్ని/ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24



దసరా పండుగను పురస్కరించుకుని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దపేదర్ రాజు మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు శాలువా కప్పి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.

పోలీసులకు వ్యాసరచన పోటీలు



జగిత్యాల, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం రోజున జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులకు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం సామాజిక బాధ్యతను గుర్తుచేయడం ప్రజాసేవ పట్ల నిబద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజానుకూల పోలీసింగ్ పై అవగాహన కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పోలీస్ అధికారులు వివరించారు. ఈ పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించి మొదటి విభాగంలో భాగంగా పోలీస్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) హోదా వరకు ఉన్న సివిల్ ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి కింది అంశాలను కేటాయించారు.

1) ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎలాంటి సేవలను ఆశిస్తారు?

2)పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర ఏమిటి? సోషల్ మీడియాకు బానిస కాకుండా వ్యక్తిగత సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా?

రెండో విభాగంలో భాగంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్ఐ) మరియు ఆపై హోదాల్లో ఉన్న అధికారులకు కింది అంశాలను కేటాయించారు.

1)పౌరుల నుంచి గౌరవం ఆదరణ సద్భావన పొందేందుకు పోలీసులు ఎలాంటి కృషి చేయాలి?

2)క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎలా? ఈ వ్యాసరచన పోటీల ద్వారా పోలీసు అధికారులు సిబ్బంది తమ ఆలోచనలు అనుభవాలు విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచే అవకాశం పోలీసులకు కల్పించారు.

కేటీఆర్, హరీశ్‌రావులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన పద్మా దేవేందర్‌రెడ్డి



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి బీఆర్ఎస్ మహిళా నేతలతో కలిసి మాజీ మంత్రులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావులను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల బతుకమ్మ సంబరాల్లో భాగంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళా బృందాలను కేటీఆర్, హరీశ్‌రావు అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలను మహిళలు ఉత్సాహంగా నిర్వహించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

ఉత్తమ వైద్య సేవలతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

-సామాజిక సేవలో భాగంగా కొందరికైనా ఉచిత వైద్యం చేయాలి

-ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా వైట్ కోట్ సెర్మనీ

-జిల్లా కలెక్టర్, గరిమ అగ్రవాల్

-జిల్లా ఎస్పీ మహేష్ బి గితె.

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక, అక్టోబర్24:





జిల్లాలోని వైద్య కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు డాక్టర్లుగా ఉత్తమ వైద్య సేవలు అందించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందించారు. అనంతరం నిర్వాహకులు జిల్లా కలెక్టర్, ఎస్పీని శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సమాజంలో వైద్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. వైద్య విద్య అభ్యసించేందుకు చాలా కష్ట పడాల్సి ఉంటుందని, నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఈ అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి విజయం వెనుక వారి తల్లిదండ్రుల శ్రమ, ప్రోత్సాహం ఉంటుందని పేర్కొన్నారు. వైద్యుల సేవలు చాలా కీలకమని స్పష్టం చేశారు. గర్భిణులు, పిల్లలు, వివిధ రోగాలతో బాధ పడే వారికి వైద్యులు ఎంతో ఓపికతో సేవలు అందిస్తారని కొనియాడారు. వైద్యులు తాము ఎంచుకున్న విభాగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో భాగంగా వైద్యులు కొందరికైనా ఉచిత వైద్య సేవలు అందించాలని సూచించారు. దీంతో ఆత్మ సంతృప్తి ఉంటుందని తెలిపారు. వైద్యం, సేవల్లో మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాక్షించారు. వైద్యులు తమ ఆరోగ్యం, ఆహారం శ్రద్ధ పెట్టాలని సూచించారు. సిరిసిల్ల వైద్య కళాశాల, బాలికల, బాలుర హాస్టల్ నిర్మాణ పనులను తాను పలుమార్లు సందర్శించానని గుర్తు చేశారు. ప్రస్తుతం బాలికల హాస్టల్ వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. మెడికల్ కాలేజీ, బాలుర హాస్టల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి.. త్వరలోనే వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ నిర్విష, తహసీల్దార్ మహేష్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వార్షికోత్సవం

-పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, సామాజిక బాధ్యతను గుర్తుచేయడం, ప్రజాసేవ పట్ల నిబద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈపోటీలను రెండు విభాగాలుగా నిర్వహించగా,మొదటి విభాగంలో భాగంగా పోలీస్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఏఎస్ఐ హోదా వరకు ఉన్న సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ ఏఆర్ సిబ్బందికి కింది అంశాలను కేటాయించారు.

1.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎలాంటి సేవలను ఆశిస్తారు?

2.పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర ఏమిటి? సోషల్ మీడియాకు బానిస కాకుండా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా? రెండో విభాగంలో భాగంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎస్ఐ, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆర్ఎస్ఐ మరియు ఆపై హోదాల్లో ఉన్న అధికారులకు కింది అంశాలను కేటాయించారు.

1పౌరుల నుంచి గౌరవం, ఆదరణ, సద్భావన పొందేందుకు పోలీసులు ఎలాంటి కృషి చేయాలి?

2.క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎలా?ఈవ్యాసరచన పోటీల ద్వారా పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆలోచనలు, అనుభవాలు, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచే అవకాశం కల్పించారు. అధికారులకు కింది అంశాలను కేటాయించారు.

1.పౌరుల నుంచి గౌరవం, ఆదరణ, సద్భావన పొందేందుకు పోలీసులు ఎలాంటి కృషి చేయాలి?

2.క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎలా?
ఈవ్యాసరచన పోటీల ద్వారా పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆలోచనలు, అనుభవాలు, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచే అవకాశం కల్పించారు.

మత్స్య సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా మచ్చ నర్సింగరావు ముదిరాజ్

-సంఘం అభివృద్ధికి కృషి చేస్తా.. నూతన అధ్యక్షుడు మచ్చ నర్సింగరావు ముదిరాజ్

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 24





ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో మత్స్య పరిశ్రమిక సహకార సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో సంఘం నూతన అధ్యక్షుడిగా మచ్చ నర్సింగరావు ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా పిట్టల రమేష్ ముదిరాజ్, కార్యదర్శిగా కలవేని పోషమల్లు ముదిరాజ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను సహకార సంఘం ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్టర్ ఎం శ్రీనివాస్ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మచ్చ నర్సింగ రావు ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి, సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి కొలుపు మరి బోనాల కార్యక్రమం త్వరలోనే నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని అన్నారు మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, సంఘ సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతన అధ్యక్షుడు మచ్చ నర్సింగరావు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి ఎం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పిట్టల రమేష్ ముదిరాజ్ కార్యదర్శి కలవైన పోషమల్లు ముదిరాజ్. పిట్టల ఎల్లయ్య పల్లె సర్పంచి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్. కన గర్తి సర్పంచి చొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ . తోపాటు దానరి రాజు ముదిరాజ్ తూడి కిరణ్ ముదిరాజు యాదగిరి స్వామి ముదిరాజు పెండెం కుమార్ ముదిరాజ్ పిట్టల రమేష్ ముదిరాజ్. యాదగిరి కృష్ణయ్య ముదిరాజ్ పిట్టల సదయ్య ముదిరాజ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి రాజయ్య ముదిరాజ్ గట్టయ్య ముదిరాజ్ తోపాటు ముదిరాజు కుల బాంధవులు పాల్గొన్నారు

బీర్పూర్ కేజీబీవీ స్కూల్ నూతన భవనంలోకి మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమాం

-బీర్పూర్ సర్పంచుల పోరం కన్వీనర్ అర్షకోట రాజగోపాల్ రావు

జగిత్యాల, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పలు అభివృద్ధి పనులు సమస్యల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. బీర్పూర్ మండలంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నందున అందుబాటులో ఉన్న నూతన భవనంలోకి పాఠశాలను మార్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రోళ్లవాగు ప్రాజెక్టు పూర్తికి అవసరమైన 46 ఎకరాల రెవెన్యూ భూమిని అటవీ శాఖకు అప్పగించాల్సి ఉన్నందున సంబంధిత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి ప్రాజెక్టు పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఎమ్మెల్యే వెంట బీర్పూర్ సర్పంచుల ఫోరం కన్వీనర్ తుంగూరు సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ ముప్పాల రామచంద్రరావు అధికారులు తదితరులు ఉన్నారు.

రింగు రింగు గోల్డ్ రింగు అని ఫోక్ సాంగ్ ప్రోమో ఆవిష్కరణ

-సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:



ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ. మాట్లాడుతూ... సిరిసిల్ల కళలకు పుట్టినిల్లు లాంటిది ఈ ప్రాంతం నుండి ప్రముఖ కవి రచయిత సినారె తన రచనల ద్వారా ఎంతో ఖ్యాతిని సాధించి దేశానికే గర్వకారణంగా నిలిచారు ఇలాంటి ఎంతోమంది తమ రచనలు పాటల నాట్యం ఇలా వివిధ కళల ద్వారా మంచి పేరు సాధించి మన ప్రాంతానికి కళాత్మక రంగంలో గొప్ప పేరు తీసుకువచ్చారు.. మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కళా రంగంలో విశిష్ట సేవలు అందించిన మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో కళాకారులు కళా అభిమానులు ముందుకు వచ్చి మరిన్ని సంస్కృతిక సాంప్రదాయ, జానపద, నృత్యము లలో మంచి ప్రతిభతో మంచి సందేశం తో కూడిన కొత్త కొత్త పాటలను చిత్రీకరించాలని కోరుకుంటున్నామని అ న్నారు. నేడు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ఫోక్ ఇండస్ట్రీలో ఎంతోమంది తమ ప్రతిభను ప్రద ర్శించి తక్కువ సమయంలోనే ఎంతో విలువైన ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్నారు అందులో భాగం గా ఇంత చక్కటి ఫోక్ సాంగ్ ను చిత్రీకరించిన ప్రకాష్ కు ఇందులో చక్కగా నటించిన రామ్ కు , హర్షిత కు ఈ పాట చిత్రీకరణలో పాల్గొన్న ప్రతి ఒక్క రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు భవిష్య త్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరు కుం టున్నాం అని ఈ సందర్భంగా అన్నారు.. సం దర్భ ంగా ప్రొడ్యూసర్ ప్రకాష్ , నటీనటులు రామ్, హర్షిత లను మున్సిపల్ చైర్ పర్సన్ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, వివ్ బుర్ర మల్లికార్జున్ , కౌన్సిలర్ సభ్యుల బుర్ర నారాయణ గౌడ్ ,గుడ్ల శ్రీనివాస్,ఎలుక వెంక టేశం, లింగంపల్లి గంగరాజు , అడిచెర్ల రూప సాయి కృష్ణ , బత్తుల రమేష్ , రిక్కమల్లె రజిత సం పత్, మొదలగు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు..

నేడే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు మంత్రులు పొన్నం-అడ్లూరి భూమి పూజ

-స్థానిక నాయకులతో భూమిపూజ స్థల పరిశీలన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయ గా జగిత్యాల నియోజకవర్గంలో తాటిపల్లి మొర పల్లి శివారులో 25 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంత్రుల చేతుల మీదుగా భూమిపూజ సందర్భ ంగా భూమిపూజ మీటింగ్ స్థలాన్ని అధికారులు స్తానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమా ర్ పరిశీలించారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్య మైన విద్యతో పాటు వసతి భోజనం క్రీడలు నైపుణ్యా భివృద్ధి వంటి సౌకర్యాలను ఒకే ప్రాంగణంలో అందిం చడం దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. 2500 మంది విద్యార్థులకు 500 మంది స్టాఫ్ కు ఆధునిక విద్యా సదుపాయాలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య హాస్టల్ భోజనం వసతి సౌకర్యాలు క్రీడా ప్రాంగణం మీటింగ్ హాల్ ప్రభుత్వం కల్పించబోతుంది అన్నారు. తెలం గాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చల్లల్ లో సహజ వ్యవసాయంకు స్థలం కేటాయిం చడంతో తాటిపల్లి మొరపల్లి లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ 25 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు నేడు ఆదివారం రోజున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ చేస్తారని వివరించారు. జగిత్యాలకు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల ప్రజల పక్షాన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య ప్యాక్స్ చైర్మన్ కోలుగూరి దామోదర్ రావ్ ఏఎంసీ చైర్మన్ గడ్డం గంగారెడ్డి సర్పంచులు కట్ట రాజేందర్ గంగారెడ్డి సమిండ్ల శ్రీనివాస్ బోగోజీ ముఖేష్ కన్నా దుమాల రాజకుమార్ తదితరులు ఉన్నారు.

హౌసింగ్ బోర్డులో పార్కుల అభివృద్ధికి కలెక్టర్ ఫండ్స్ నుంచి నిధులు మంజూరు

ం-డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

-మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్

జగిత్యాల, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను కలిశారు. ఈ సందర్భంగా పట్టణం లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం పార్కులను అభివృద్ధి చేయడం పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని హెలిప్యాడ్ స్థలం జడ్జి క్వార్టర్స్ వద్ద రామాలయం ముందు ఉన్న స్థలాలను పార్కుల అభివృద్ధికి కేటాయి ంచాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో పార్కులు అభి వృద్ధి చేయడం ద్వారా స్థానిక ప్రజలకు ఆహ్లాదక రమైన వాతావరణం మెరుగైన ప్రజా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ హౌసింగ్ బోర్డు ప్రాంతంలో పార్కుల అభి వృద్ధి కోసం కలెక్టర్ ఫండ్స్ నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ సంబంధిత అధికారులు ఉన్నారు.

బాలల భద్రతకు పోక్సో చట్టం రక్షణ కవచం

-దమ్మపేటలో బాలల హక్కుల పరిరక్షణ పై అవగాహన సదస్సు

-విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

-బాలల భద్రత అందరి బాధ్యత

దమ్మపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 24





బాలలపై లైంగిక వేధింపులను అరికట్టి, వారి హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని దమ్మపేట మేజిస్ట్రేట్ భవాని సూచించారు. దమ్మపేట మండల న్యాయ సేవా కమి టీ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై నిర్వహించిన అవగా హన సదస్సులో ఆమె మాట్లాడారు.

బాలల రక్షణే ప్రధాన లక్ష్యం

బాలలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు రూపొందించిన పోక్సో చట్టంలోని నిబంధనలు, బాల లకు కల్పించిన చట్టపరమైన రక్షణ, వారి హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్ల లు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వారికి తగిన రక్షణ కల్పించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూచి ంచారు.

వేధింపులను గుర్తించి వెంటనే స్పందించాలి

బాలలు ఎలాంటి వేధింపులకు గురైనా భయప డకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబ ంధిత అధికారులకు తెలియజేసేలా వారిలో ధైర్యం నింపాలని వివరించారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు, అనుమానాస్పద ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికా రులకు సమాచారం అందించాలని తెలిపారు.

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, బాలల హక్కుల పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సదస్సులో పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా బాల లపై జరిగే నేరాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మ పేట మేజిస్ట్రేట్ భవాని, మండల విద్యాశాఖ అధికారి, దమ్మపేట ఎస్సై రాజేష్, అశ్వారావుపేట అదనపు ఎస్సై దేవ్ సింగ్, న్యాయవాదులు, పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోళ్ల జానయ్యకు వట్టే జానయ్య యాదవ్ నివాళులు

సూర్యాపేట ।। అక్టోబరు 24 ।। తెలంగాణ పత్రిక ।। జిల్లా ప్రతినిధి ।। భట్టు సంతోష్ తోళా నాయక్ ।।



బాలెంల రోడ్డుపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆరెగూడెం గ్రామానికి చెందిన గోళ్ల జానయ్యకు బీసీ ఉద్యమ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ నివాళు లర్పించారు. జానయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జానయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లల సైదులు యాదవ్, చంప్ల, లింగాల సైదులు, సుమన్ నాయక్, కోటేశ్ యాదవ్, సూపర్ సైదులు, విజయ్, వట్టే లింగరాజు, మహేష్, అనిల్ తదితరులు పాల్గొని గోళ్ల జానయ్యకు నివాళులర్పించారు.

మల్లూరు లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

-శనివారం స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులు



మంగపేట,అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

వెట్టిచాకిరి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

-'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనం ప్రారంభం

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.శనివారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కార్మిక శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంస్థ సమన్వయంతో వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెట్టిచాకిరి, బలవంతపు శ్రమ నుంచి కార్మికులకు విముక్తి కల్పించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులను తెలుసుకోవాలని, వారి రక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపక కేంద్రాలు, గనులు, రాతి క్వారీలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇతర అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు ఈ ప్రచార వాహనం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వెట్టిచాకిరి బాధితులు, అటువ ంటి పరిస్థితులను గుర్తించిన ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 080-69434 343ను సంప్రదించి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక కళాజాత బృందం వెట్టిచాకిరి నిర్మూలనపై ప్రదర్శన ఇవ్వనునా ్నరన్నారు. అనంతరం వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్ర ్మంలో కార్మిక శాఖ అధికారులు సత్యేంద్ర ప్రసాద్,తిరుపతి, సయ్యద్ కౌమార్దీన్,సి డబ్ల్యు సి చైర్మన్‌ఉప్పలయ్య, మెదక్ సి ఐ రాజశేఖర్, నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల దినసరి కార్మికులకు రూ. 42 వేల కనీస వేతనం ఇవ్వాలి

-ఈ నెల 26న ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చేయండి:

సీఐటీయూ నాయకుడు మురహరి రఘు పిలుపు

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 24



దమ్మపేట:ఆశ్రమ పాఠశాలలు మరి యు వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి కార్మికులకు నెలకు 42 వేల రూపాయల కనీస వేతనం అందిం చాలని, ప్రతినెలా వేతనాలను నేరు గా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు ఈ నెల 26న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని ముమ్మ రంగా విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం పెద గొలుగూడెం, పార్కులు గండి, అంకంపాలెం, దమ్మపేట పరిధి లోని ఆశ్రమ పాఠశాలల దినసరి కార్మికులతో మురహరి రఘు సమావేశం నిర్వహించారు.

ప్రధాన డిమాండ్లు మరియు ముఖ్యాంశాలు:

సమాన పనికి సమాన వేతనం: సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని వర్తింపజేయాలి. వేతనాల పెంపు డ పిఆర్సి ప్రభుత్వ వేతన సవరణ నిబంద ్నలను దినసరి కార్మికులకు కూడా వర్తింపజేయాలి. హామీల అమలు: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం కార్మికుల వేతనాలు పెంచి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం: గత మూడేళ్ల కాలంలో కార్మికుల ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించకపోవడం వల్లే మళ్లీ ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు కౌలూరి రామకృష్ణ, రామలక్ష్మి, అప్పారావు, నాగలక్ష్మి, వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీను మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

నిజాయితీ చాటుకున్న పోలీసు సిబ్బంది

-దొరికిన బ్యాగులోని ఐఫోన్, రూ.10 వేల నగదు, రెండు బంగారు ఉంగరాలను యజమానికి అప్పగింత

-పోలీసు సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది శ్రీకాంత్, భూపాల్ నిజాయితీని చాటుకున్నారు. శనివారం ఏడుపాయల ఆలయ గోపురం వద్ద వారికి ఒక నల్లటి బ్యాగు దొరికింది. దానిని తెరిచిచూడగా ఒక ఐఫోన్,రూ. 10 వేల నగదు,రెండు బంగారు ఉంగరాలు ఉన్నాయి.వెంటనే ఆ బ్యాగును తీసుకొని ఆలయ ఈఓ కార్యాలయానికి వెళ్లి, యజమాని కోసం వేచి ఉన్నారు. ఇంతలో కూకట్‌పల్లికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి అక్కడికి వచ్చి తన బ్యాగు పోయిందని తెలిపాడు. బ్యాగులోని వస్తువుల వివరాలను అడిగి నిర్ధారించుకున్న అనంతరం, ఆలయ ఈఓ సమక్షంలో బ్యాగును యజమానికి అప్పగించారు. దొరికిన విలువైన వస్తువులను భద్రంగా ఉంచి, వాటిని యజమానికి తిరిగి అందించిన పోలీసు సిబ్బంది శ్రీకాంత్, భూపాల్ నిజాయితీ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అభినందించారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరిస్తూ ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచాలని ఈ సందర్భంగా సూచించారు.

శ్రీమంతుల భారతమ్మ మరణం నేత్రాలు దానం

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 24



ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన మాది వార్డు సభ్యురాలు శ్రీమంతల భారతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి నేత్రాలు సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం నిర్వహించారు నేత్రదానం పైఅ, కుటుంబ సభ్యులకు డాక్టర్ వేణు, నిఖిల్ నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలు సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త శ్రీమం తుల వీరబ్రహ్మం మణెమ్మ, కుమారులు, కోడండ్లు యుగంధర్, రమణాచారి, శ్రావణి, అక్షిత, కుమార్తెలు అల్లుండ్లు శారద ,మమత, ప్రభాకర్,రాజేష్.. మనుమలు, మనుమరాండ్లు రాహుల్,సీతాలు, విశ్వతేజ ,విశ్వాణి,ఋగ్విత్,శివన్య లకు సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి, అభినందనలు తెలియజేశారు.

కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-ఆవరణలో వసతుల పరిశీలన



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ -24:

జిల్లాలోని తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంకేజీ బీవీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం కిచెన్ ఆవరణ, ఫ్రీజర్, సరుకులు తనిఖీ చేసి.. అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అలాగే కంప్లైంట్స్ బాక్స్ పరిశీలించి.. ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశిం చారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. కంప్లైంట్స్ బాక్స్ లో వచ్చే ఫిర్యాదులపై స్పందించాలని, ఆయా సమస్యలు రాకుండా ముందస్తుగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కట్టేవారు కడుతున్నారు.. చూసేవారు చూస్తున్నారు







-కొంపల్లి సర్కిల్‌లో పెద్ద నిర్మాణాల జోరు..

విద్యుత్ భద్రతపై అధికారుల స్పందన ఏదీ?

-ట్రాన్స్‌ఫార్మర్లకు గోడలు.. నిబంధనలకు తూట్లు..

కొంపల్లి సర్కిల్‌లో ఇదేం తీరు?!

-హైటెన్షన్ వైర్ల కిందే భారీ నిర్మాణాలు!

-నిబంధనలు బేఖాతర్ చేస్తున్నారా?

-టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు..

విచారణకు స్థానికుల డిమాండ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:

ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ నిబంధనలు రూపొందించినా, కొంపల్లి సర్కిల్ పరిధిలో వాటి అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దూలపల్లి రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను షెడ్ల నిర్మాణాల మధ్య ఉంచి, వాటి చుట్టూ ప్రహరీ గోడలు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు హైటెన్షన్ విద్యుత్ తీగల కిందే భారీ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణ అనుమతులు, విద్యుత్ భద్రతా ప్రమాణాలు, అత్యవసర మరమ్మతులకు అవసరమైన స్థలం వంటి అంశాలను అధికారులు పరిశీలించారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

విద్యుత్ పరికరాల చుట్టూ గోడలు.. ప్రమాదాలకు ఆహ్వానమా?

విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు సాధారణ నిర్మాణ సామగ్రి కాదు. వాటి నిర్వహణ, మరమ్మతులు, అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం వంటి పనులకు తగినంత స్థలం, సురక్షిత ప్రవేశం అవసరం. వీటిని షెడ్ల లోపల ఉంచి గోడలతో చుట్టేస్తే నిర్వహణ సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడే అవకాశముంది. విద్యుత్ పరికరాల చుట్టూ అవసరమైన భద్రతా దూరాలు పాటిస్తున్నారా? సంబంధిత విద్యుత్ శాఖ అనుమతి లేదా సాంకేతిక పరిశీలన అవసరమైన చోట అవి తీసుకున్నారా? అన్నది తేలాల్సి ఉంది. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (CEA) రూపొందించిన విద్యుత్ భద్రతా నిబంధనలు--2023లోని రెగ్యులేషన్ 15 ప్రకారం విద్యుత్ సరఫరా పరికరాలు, లైన్ల భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. 650 వోల్టుకు మించిన విద్యుత్ పరికరాల విషయంలో రెగ్యులేషన్ 21 ప్రకారం నిర్వహణ సిబ్బందికి ప్రమాదం లేకుండా అవసరమైన భద్రతా దూరాలు, రక్షణ చర్యలు పాటించాలి. అందువల్ల షెడ్ల మధ్యలో ఉన్నట్లు కనిపిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల వద్ద నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

హైటెన్షన్ లైన్ల కింద నిర్మాణాలకు నిబంధనలు ఏం చెబుతున్నాయి?

తెలంగాణ ప్రభుత్వ దీబఅశ్రీనచీశీష అధికారిక మార్గదర్శకాల ప్రకారం హైటెన్షన్ విద్యుత్ ప్రసార లైన్ల సమీపంలో భవనానికి, విద్యుత్ లైన్లకు మధ్య కనీసం 3 మీటర్ల నిలువు, అడ్డ భద్రతా దూరం పాటించాలని పేర్కొంది. తక్కువ వోల్టేజీ విద్యుత్ లైన్ల విషయంలో 1.5 మీటర్ల దూరాన్ని సూచించింది. అయితే సంబంధిత లైన్ వోల్టేజ్, నిర్మాణ స్వరూపం, వర్తించే సాంకేతిక నిబంధనలను బట్టి అధికారులు నిర్ధారించాలి. కేంద్ర విద్యుత్ భద్రతా నిబంధనలు--2023లోని రెగ్యులేషన్ 65 ప్రకారం ఇప్పటికే ఉన్న ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్ సమీపంలో కొత్త భవనం లేదా నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించినప్పుడు, నిర్దేశించిన విధంగా విద్యుత్ సరఫరాదారు లేదా యజమానికి, ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్‌కు లిఖితపూర్వక సమాచారం అందించాల్సిన నిబంధన ఉంది. అవసరమైన భద్రతా చర్యలపై సంబంధిత అధికారుల పరిశీలన కీలకం.

అనుమతులు లేకుండా నిర్మిస్తే చర్యలు తప్పవు!

తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం--2019లోని సెక్షన్ 174 అక్రమ భవన నిర్మాణాలు, ఆమోదించిన ప్రణాళికకు విరుద్ధంగా చేపట్టే పనులపై చర్యలకు సంబంధించిన నిబంధనలను కలిగి ఉంది. తెలంగాణ ప్రభుత్వ దీబఅశ్రీనచీశీష అధికారిక మార్గదర్శకాల ప్రకారం అనధికార నిర్మాణాలపై ఫిర్యాదులను పరిశీలించి చర్యలు ప్రారంభించాలి. జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అక్రమ నిర్మాణాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉల్లంఘనలు నిర్ధారణ అయితే వర్తించే నిబంధనల ప్రకారం నిర్మాణ అనుమతుల రద్దు, జరిమానాలు, అక్రమ భాగాల తొలగింపు లేదా కూల్చివేత, ఇతర చట్టపరమైన చర్యలు చేపట్టవచ్చు.

మామూళ్ల ఆరోపణలపై విచారణ ఎప్పుడు?

కొంపల్లి సర్కిల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ కింది స్థాయి సిబ్బంది, ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందన్నది స్థానికుల ప్రశ్న. అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరిస్తున్నారా? మామూళ్ల ఆరోపణల్లో వాస్తవమెంత? రాజకీయ ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? అన్న అంశాలపై ఆరోపణలను నిజాలుగా నిర్ధారించకుండా, ఆధారాలతో విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

ప్రమాదం జరిగాక మేల్కొంటారా?

విద్యుత్ లైన్ల సమీపంలో నిర్మాణాలు, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ గోడలు, స్తంభాల చుట్టూ షెడ్లు ఉన్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో తక్షణ తనిఖీలు చేపట్టాలి. నిర్మాణ అనుమతులు, ఆమోదిత ప్రణాళికలు, విద్యుత్ భద్రతా దూరాలు, నిర్వహణకు అవసరమైన ప్రవేశ మార్గాలను పరిశీలించాలి. ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. విధుల్లో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే సంబంధిత సిబ్బంది పాత్రపైనా విచారణ జరపాలి. ప్రజల ప్రాణభద్రతకు ముప్పు కలిగించే నిర్మాణాల విషయంలో ప్రమాదం జరిగే వరకు వేచి చూడటం సరైన విధానం కాదు. కొంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి క్షేత్రస్థాయి తనిఖీలు చేపడతారా? నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి.

జిల్లాలో అడవుల సంరక్షణ,పర్యావరణ

సమతుల్యతను అన్నీ శాఖల సమన్వయంతో కాపాడాలి

-అటవీ విస్తీర్ణం పెంపుదల, కలప,జంతువుల స్మగ్లింగ్ అరికట్టడమే ధ్యేయం

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్,జిల్లా అటవీ సంరక్షణ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి,పోలీస్ అధికారులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో అడవుల సంరక్షణకు ,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దులను జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు. పోడు భూముల సమస్యలు, అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వేటను అరికట్టడానికి అటవీ, పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు, యువతకు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అటవీ సంరక్షణలో వారిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి జో జి మాట్లాడుతూ అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,డిఎస్పీ ప్రసన్న కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలపై చర్చ.. పరిష్కారానికి చర్యలు

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసిన,,ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం అనంతరం జిల్లాలో మత్స్యకారులు, చేపల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు తెలిపారు. మత్స్యకార రంగానికి సంబంధించిన పలు అంశాలపై అదనపు కలెక్టర్‌తో చర్చించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో చేపల పెంపకం అభివృద్ధి, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫిషరీస్ శాఖకు సంబంధించిన ఇతర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను కోరినట్లు తెలిసింది. దీనిపై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి (ణఖీూ) వెంకయ్య, వైస్ ప్రెసిడెంట్ మోహన్ కృష్ణ, మహిళా ప్రతినిధులు సత్యవతి, సంతోషి, వెంకటేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

-ఐసీజేఎస్ పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలి

-తూప్రాన్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయ తనిఖీలో మల్టీ జోన్--1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24





మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని మల్టీ జోన్--1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఐజీకి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఐజీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, మియాజాకి జాతికి చెందిన అరుదైన మామిడి మొక్కను కార్యాలయ ప్రాంగణంలో నాటారు.అనంతరం కార్యాలయ రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, పెండింగ్, దర్యాప్తు, ట్రయల్ దశలో ఉన్న కేసుల వివరాలను సమీక్షించారు. గ్రేవ్, పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసులో నిర్దేశిత ఎస్ఓపీని పాటించాలని అధికారులను ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఐసీజేఎస్ వ్యవస్థ పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని, ఈ-సాక్ష్య,ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని, నిర్ణీత గడువులోగా ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని స్పష్టం చేశారు.దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ, వాహన తనిఖీలు ముమ్మరం చేసి, అనుమానితులపై నిఘా ఉంచాలని ఆదేశించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయిన నిందితులను త్వరగా గుర్తించి కోర్టులో హాజరుపరచాలన్నారు. డీఎస్పీలు ప్రతి నెల కనీసం రెండు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి, సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారాన్ని సమీక్షించాలని సూచించారు. కార్యాలయాల్లో 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఐజీ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డియస్పి నరేందర్ గౌడ్, సీఐలు సైదా, వెంకటరాజా గౌడ్, ఎసై లు సిబ్బంది ఉన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి

-కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపు

కల్వకుర్తి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక



మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొనేందుకు తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తమతో పాటు ఇతర అర్హులైన పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు మహబూబ్‌నగర్ హైదరాబాద్ రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి పట్టభద్రుడు చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య బంధంగా తన ఓటు హక్కు వినియోగించుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కట్టుబడి బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు పిలుపునిచ్చారు ప్రతి అర్హులైన పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు ఎమ్మెల్సీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలనికల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

యువతకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత..
జిల్లా వారసత్వ సంపద పరిరక్షణకు కృషి

-అగ్నివీర్, ఎస్ఎస్సీ జీడీ అభ్యర్థుల కోసం అక్టోబర్ 31న ఉచిత వైద్య శిబిరం

-నవంబర్ 1న సీతమ్మలోద్ది ట్రెక్కింగ్.. ఇప్పటికే 250 మంది రన్నర్స్, వాకర్స్ నమోదు

-యువతలో ఫిట్‌నెస్, చారిత్రక వారసత్వ పరిరక్షణపై అవగాహన కల్పించాలి

-మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

-రెండు కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్24 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రోత్సహించడంతో పాటు, జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను వెలుగులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, సైన్యం, పారామిలిటరీ దళాల్లో ఉద్యోగాలు సాధించేందుకు అభ్యర్థులకు అవసరమైన సన్నద్ధత కల్పించడం, జిల్లాలోని చారిత్రక ప్రదేశాల విశిష్టతను ప్రజలకు తెలియజేయడం వంటి లక్ష్యాలతో చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని (ఐడీఓసీ) తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలిఅగ్నివీర్, ఎస్ఎస్సీ జీడీ అభ్యర్థుల కోసం నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరం,మన జిల్లా -- మన ఖిల్లా కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న సీతమ్మలోద్ది ట్రెక్కింగ్‌కు సంబంధించిన రెండు పోస్టర్లను ఆవిష్కరించారు.

అగ్నివీర్, ఎస్ఎస్సీ జీడీ అభ్యర్థులకు ఉచిత వైద్య శిబిరం

అగ్నివీర్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో, నవంబర్ 12 నుంచి ప్రారంభం కానున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులతో పాటు ఎస్ఎస్సీ జీడీ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించేలా యువశక్తి -- పెద్దపల్లి ఆధ్వర్యంలో అక్టోబర్ 31న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు.రన్నింగ్, ఇతర శారీరక పరీక్షల అనంతరం నిర్వహించే వైద్య పరీక్షల్లో చిన్నపాటి ఆరోగ్య సమస్యల కారణంగా అభ్యర్థులు అనర్హులు కాకుండా, ముందుగానే లోపాలను గుర్తించి అవసరమైన వైద్య సలహాలు, చికిత్స పొందేందుకు ఈ శిబిరం దోహదపడనుంది. భారత సైన్యం, పారామిలిటరీ దళాల్లో ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు, శిబిరంలో పాల్గొనదలచిన అభ్యర్థులు పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, మరిన్ని వివరాల కోసం 7780543055, 9182691655 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

నవంబర్ 1న సీతమ్మలోద్ది ట్రెక్కింగ్

జిల్లాలోని చారిత్రక, ప్రకృతి ప్రదేశాల విశిష్టతను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు యువతలో ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణపై ఆసక్తిని పెంపొందించేందుకు "మన జిల్లా -- మన ఖిల్లా" కార్యక్రమంలో భాగంగా నవంబర్ 1న సీతమ్మలోద్ది ప్రాంతంలో ట్రెక్కింగ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇప్పటికే 250 మంది రన్నర్స్, వాకర్స్ తమ పేర్లను నమోదు చేసుకున్నారు. సీతమ్మలోద్ది ప్రాంతంలో సుమారు 1,000 నుంచి 1,200 సంవత్సరాల నాటి ప్రాచీన చిత్రాలు కలిగిన గుహలు, ఆదిమానవుల జీవన ఆనవాళ్లు ఉండటం ఈ ప్రాంత ప్రత్యేకతగా నిలుస్తోంది.ట్రెక్కింగ్‌లో భాగంగా పిడుగుతొర్ర, భీమన్న దేవాలయం వంటి చారిత్రక, ప్రకృతి ప్రదేశాలను సందర్శించి వాటి విశిష్టతను తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, మన జిల్లా చరిత్ర, వారసత్వ సంపదను ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.యువతతో పాటు ప్రజలు చారిత్రక ప్రదేశాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువతలో చైతన్యంార్థాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించనున్నారు.

డ్రగ్స్‌కు నో చెప్పండి -- మీ భవిష్యత్తుకు ఎస్ చెప్పండి!

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి... నినాదంతో యువత మాదకద్రవ్యాలకు దూరంగాఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని నిర్వాహకులు పిలుపునిస్తున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.ఓ. ప్రవీణ్ రెడ్డి,మాజీ సైనికుడు, అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి, ఫొటోగ్రాఫర్లు రవీందర్ రెడ్డి, శీలం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మెకు జీవన్ రెడ్డి సంఘీభావం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

జగిత్యాల జిల్లా కేంద్రంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రసూతి సెలవులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండుగల సమయంలోనూ ఉద్యోగులు సమ్మె చేయాల్సి రావడం బాధాకరమన్నారు. ఉద్యోగుల సమస్యలను బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం స్పందించేలా ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దావ వసంత సురేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరం

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24



జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండల రైతు వేదికలో సీఎస్ఆర్ నిధులతో అందజేసిన వ్యవసాయ డ్రోన్ పరికరాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ నీటితో పంటలకు మందులు, ఎరువులను సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని తెలిపారు. అలాగే రైతులు నేరుగా పురుగుమందులతో సంబంధం లేకుండా పిచికారీ చేసుకునే అవకాశం ఉండటంతో ఆరోగ్యపరమైన ఇబ్బందులను కూడా తగ్గించవచ్చని చెప్పారు. ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించుకోవడం ద్వారా రైతులకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి సర్పంచ్, చాట్ల విజయ -రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఫిక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు త క్కలపల్లి రాజు, మండల వివిధ గ్రామాల సర్పంచులు, కోఆపరేటివ్ అధికారి, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట పాఠశాలల్లో వేరు వేరు చెత్త సేకరణకు శ్రీకారం

-విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కోసం నాలుగు రకాల చెత్త డబ్బాల పంపిణీ

నంగునూరు,అక్టోబరు 24(తెలంగాణ పత్రిక):



పాఠశాల స్థాయి నుంచే పారిశుద్ధ్యంపై అవగాహన పెంపొందించేందుకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామపంచాయతీ ముందడుగు వేసింది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు నాలుగు రకాల చెత్త డబ్బాలను పంపిణీ చేసింది. విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడంతో పాటు చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటును పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేశ్ రెడ్డి చేతుల మీదుగా చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడారు. చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు ఈ డబ్బాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్త, ప్రత్యేక జాగ్రత్తతో సేకరించాల్సిన చెత్త, హానికర చెత్త కోసం నాలుగు రకాల డబ్బాలను అందించినట్లు వివరించారు. చెత్తను కలిపి వేయకుండా రకాలను బట్టి వేరు చేయడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని తెలిపారు. పాఠశాలల్లో ఈ డబ్బాలను సక్రమంగా వినియోగించేలా విద్యార్థులకు సూచనలు ఇస్తామని చెప్పారు. చెత్త సేకరణలో పాటించాల్సిన పద్ధతులను నేర్పిస్తామని వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న పరిశుభ్రత అలవాట్లను ఇళ్లలోనూ, పరిసరాల్లోనూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, మల్లేశం, పారిశుద్ధ్య కార్మికుడు కనకయ్య, కారోబారు రాజు తదితరులు పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎండీ రఫీక్ హాజరయ్యారు.

మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం



ఇల్లంతకుంట అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో నూతన రోడ్ల నిర్మాణ పనులు త్వరలో చేపడతామని తెలిపారు. క్యాన్సర్, డయాలసిస్ బాధితులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని సర్పంచ్ లకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మండలంలో సుమారు 575 ఇళ్లు మంజూరయ్యాయని, అందులో 10-15 మంది లబ్ధిదారులు ఇంకా నిర్మాణం ప్రారంభించలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఎమ్మార్వో ఆర్, సురేష్, ఫ్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

ఐక్యతను పెంచే వేదిక అలయ్ బలయ్: అడిషనల్ కలెక్టర్ రవి



ధర్మసాగర్, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):

కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తుల మధ్య ఐక్యత, ఆత్మీయ అనుబంధాలను పెంపొందించడంలో అలయ్ బలయ్ కార్యక్రమాలు కీలకమని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి అన్నారు. శనివారం ముప్పారం గ్రామంలో గుంటిపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచ్ గుంటిపల్లి రేణుక అధ్యక్షతన అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రవి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, డీఆర్డీఓ పీడీ ఎం. శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, ఎంపీడీవో అనిల్ మాట్లాడుతూ గ్రామస్తులంతా కలిసిమెలిసి ఉండాలని, పరస్పర సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పన్న, ఎమ్మార్వో బావుసింగ్, పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ నిఖిల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినీత్, దేవాదుల ఇంజనీర్ మంజుల, మండల వ్యవసాయ అధికారి రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, హౌసింగ్ మండల ఏఈ సరిత, డీఆర్డీఓ ఏపీవోలు మహేందర్, సంపత్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, గ్రామ కార్యదర్శి సురేష్, జీపీఓ బిక్షపతి, గ్రామ తొలి సర్పంచ్ వాసుదేవ రెడ్డి, బతుకమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ పో, కన్వీనర్ పల్లె రమేష్, పవిత్ర, రిటైర్డ్ హెచ్ఎం వెంకట్రాజం గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల భవిష్యత్తు కోసం బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలి

-బి ఆర్ ఎస్ పార్టీరాష్ట్ర నాయకులు

-ప్రముఖ సంఘ సేవకులు ఆమనగల్ 5వార్డ్ కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న పిలుపు



కల్వకుర్తి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

పట్టభద్రుల సమస్యల పరిష్కారం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విద్యావంతుల హక్కులపరిరక్షణ కోసం పట్టభద్రుల ఎన్నికలలో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల మద్దతుగా నిలువాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆమనగల్ కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న పిలుపునిచ్చారు మహబూబ్నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రులు నియోజకవర్గాలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను పట్టభద్రులు అండగా నిలువాలని కోరారు తెలంగాణ ఉద్యమంలో యువత పోషించిన పాత్ర స్ఫూర్తితో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని నిరుద్యోగ సమస్య ప్రభుత్వ ఉద్యోగ నియమాకాలు ఉపాధి అవకాశాలు విద్యావంతుల హక్కులపై బలంగా గొంతు వినిపించే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని సూచించారు ప్రతి పట్టభద్రుడు ఎన్నికలపై అవగాహన పెంచుకొని తన ఓటు హక్కును బాధ్యతయుతంగా వినియోగించుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఆమనగల్ 5 వార్డ్ కౌన్సిలర్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రామన్న విజ్ఞప్తి చేశారు

భూ రీసర్వే మొదటి దశ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలి

-మొదటి దశలో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

-అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసి సర్వే పనుల్లో వేగం పెంచాలి

-క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-సర్వేకు అవసరమైన యంత్ర పరికరాలు, సాంకేతిక సదుపాయాలను సమకూర్చుకోవాలి

-గ్రామాల వారీగా పురోగతిని పర్యవేక్షిస్తూ పారదర్శకంగా భూ రీసర్వే పూర్తి చేయాలి

- సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్





పెద్దపల్లి,ప్రతినిధిఅక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

భూ రీసర్వే మొదటి దశ పనులను వేగవంతం చేసి, ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూ రీసర్వే పనుల పురోగతిపై సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ రీసర్వే మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో సర్వే పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్వే పనులకు అవసరమైన ప్రణాళిక రూపొందించుకొని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.భూ రీసర్వే పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన సిబ్బంది, సాంకేతిక వనరులు, యంత్ర పరికరాలను సమకూర్చుకొని నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

అదనపు బృందాలను ఏర్పాటు చేసి సర్వే పనుల్లో వేగం పెంచాలి

మొదటి దశలో ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ, పనుల పురోగతికి అనుగుణంగా బృందాలను కేటాయించాలని తెలిపారు. సర్వే సిబ్బందికి అవసరమైన శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత్వం అందించి పనులు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రామాల వారీగా సర్వే లక్ష్యాలను నిర్దేశించుకొని, ప్రతిరోజూ చేపట్టిన పనులు, మిగిలి ఉన్న పనుల వివరాలను సమీక్షించాలని సూచించారు. సర్వే పనుల్లో వెనుకబడిన గ్రామాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక దృష్టి సారించి పనుల వేగం పెంచాలని తెలిపారు. సిబ్బంది కొరత లేదా ఇతర కారణాలతో పనులు నిలిచిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

భూ రీసర్వే సమయంలో ఎదురయ్యే స్థానిక సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ ఆదేశించారు. భూ సరిహద్దులకు సంబంధించిన సమస్యలు, భూ రికార్డుల్లో వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక ఇబ్బందుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణకు ఆటంకాలు ఏర్పడకుండా రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అవసరమైన చోట సంబంధిత భూయజమానులకు సర్వే ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా వాటి పరిష్కారానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అవసరమైన యంత్ర పరికరాలు, సాంకేతిక సదుపాయాలను సమకూర్చుకోవాలి

భూ రీసర్వే పనులకు అవసరమైన యంత్ర పరికరాలు, సాంకేతిక పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాలను జిల్లా స్థాయిలో ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. సర్వే బృందాలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరికరాల కొరత కారణంగా పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని తెలిపారు. సర్వేలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సేకరించిన వివరాలు, భూ రికార్డుల మధ్య సరిపోలికను పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలి

జిల్లా కలెక్టర్లు భూ రీసర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. గ్రామాల వారీగా పనుల స్థితిగతులను సమీక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. సర్వే పనుల నిర్వహణలో సంబంధిత అధికారులందరూ బాధ్యతతో వ్యవహరించి, మొదటి దశ పనులను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఆదేశించారు.భూ రీసర్వే ప్రక్రియ ద్వారా భూములకు సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు, భూ రికార్డుల్లో పారదర్శకత పెంపొందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అన్ని జిల్లాల్లో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏడి సర్వేయర్ సోమేశ్వర్, సంబంధిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంటల మార్పిడి పై దృష్టి సారించాలి



-మండల ప్రత్యేక అధికారి హనుమంత్ నాయక్.

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 24

రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున గ్రామాల్లో నీటిని పొదుపుగా వినియోగించాలని, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల మార్పిడిపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి హనుమంత్ నాయక్ సూచించారు శనివారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు

మండల ప్రత్యేక అధికారి హనుమంత్ నాయక్ మాట్లాడుతూ..

భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా గ్రామస్థులు ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు వ్యవసాయానికి విద్యుత్, నీటి కొరత సమస్యలు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపాలని పేర్కొంటూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి తెలిపారు

కొత్తపల్లి సర్పంచ్ బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ..



గ్రామాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు తగిన స్థలాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టుకునే స్థలం అందుబాటులో లేని సందర్భాల్లో, రైతులకు అందుబాటులో ఉన్న ఇతర ప్రాంతాల్లో ధాన్యం ఆరబెట్టుకునేందుకు అనుమతులు కల్పించి, అక్కడి నుంచే ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ లూజు లైన్లకు మరమ్మతులు చేపట్టాలి కోరారు

గజసింగవరం సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల రెడ్డి మాట్లాడుతూ..

గ్రామాల్లో విద్యుత్ లూజు లైన్ల కారణంగా లారీలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు వెంటనే లూజు లైన్లను సరిచేసి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

కరువు మండలంగా ప్రకటించాలి..దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి

మండలంలో మానేరు నది ఉన్నప్పటికీ కొన్ని గ్రామాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాధారంగా వ్యవసాయం చేసే రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని, ఆయా ప్రాంతాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి తగిన చర్యలు తీసుకోని ప్రభుత్వం కరువు మండలంగా గుర్తించాలి

మండల అభివృద్ధి అధికారి రాజేందర్ మాట్లాడుతూ..




సింగల్ విండో చైర్మన్ వేశాల వెంకటి కి సన్మానం..

ఇటీవల నూతనంగా నియామకమైన సింగల్ విండో చైర్మన్ వేశాల వెంకట్ ని మండల ప్రత్యేక అధికారి హనుమంతు నాయక్ మండల అధికారి రాజేందర్ తహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు శాలువాతో సన్మానించారు తనను సన్మానించిన మండల అధికారులకు ప్రజాప్రతినిధులకు వేశాల వెంకటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేశాల వెంకటి, వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఏపీవో అరుణ, ఏపిఎం దేవరాజు ఏఈలు వేణు, భవ్య, ప్రేమ్ చందర్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు చంద్రకళ, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

అర్హులైన పట్టభద్రులందరు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య



పెద్దవంగర, అక్టోబర్ 24: తెలంగాణ పత్రిక

రానున్న ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య కోరారు. శనివారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరాం సంజయ్, రెడ్డబోయిన గంగాధర్, పాసులేటి వెంకటరామయ్య, దంతాలపల్లి సాయిలు, కూకట్ల యాకన్న, పొడిశెట్టి సమ్మయ్య, బానోతు యమునా రాకేష్, గిరగని ఐలయ్య, గిరగని రవి, ఎర్రసాని రాంమూర్తి, గంగారపు మధు, బానోతు రాజకుమార్, బానోతు విక్రమ్, జాటోతు వెంకన్న, గిరగాని భారత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలి



-పీఎం రాహత్ పథకం ద్వారా రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స
-పథకం అమలుకు అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా నమోదు కావాలి
-ఈ-డీఏఆర్ పోర్టల్‌లో ప్రతి ప్రమాద కేసు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి
-ప్రతి ఆరోగ్యశ్రీ ఆసుపత్రి, సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ వివరాలను మ్యాపింగ్ చేయాలి
-పీఎం రాహత్ పథకం సమర్థవంతమైన అమలుతో ఏటా రూ.100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధుల ఆదా
-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య చికిత్స అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రమాద బాధితులకు చికిత్స ఖర్చుతో సంబంధం లేకుండా సమీపంలోని ఆసుపత్రుల్లో తక్షణ వైద్య సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితుల చికిత్స పథకం-2025 కింద పీఎం రాహత్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి పాల్గొన్నారు.పీఎం రాహత్ పథకం అమలు విధానం, ఆసుపత్రుల్లో బాధితులకు వైద్య సేవలు అందించే ప్రక్రియ, ప్రమాద వివరాల నమోదు, క్లెయిమ్‌ల ఆమోదం, నిధుల విడుదల తదితర అంశాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ,

రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి వైద్య చికిత్స అందించడం అత్యంత కీలకమని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో తగిన చికిత్స అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రమాద బాధితులను చికిత్స ఖర్చుల గురించి ఆలోచించకుండా సమీపంలోని ప్రభుత్వ లేదా పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.పీఎం



రాహత్ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి రూ. 1.50 లక్షల వరకు చికిత్స ఖర్చును నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ఈ పథకం కింద చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల సంఖ్య తక్కువగా ఉందని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పథకం ప్రయోజనాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఆదేశించారు.పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏటా సుమారు రూ. 100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధులను ఆదా చేసే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులకు మొదట పీఎం రాహత్ పథకం కింద నిర్దేశిత పరిమితి వరకు చికిత్స అందించాలని, ఆ పరిమితి దాటిన తర్వాత కూడా వైద్యపరంగా అవసరమైతే నిబంధనల ప్రకారం ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించి బాధితుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.

పథకం అమలుకు అన్ని ఆసుపత్రులు నమోదు కావాలి

పీఎం రాహత్ పథకాన్ని అమలు చేసేందుకు జిల్లాల్లోని అన్ని ఆసుపత్రులు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ పథకం అమలుకు అవసరమైన నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నమోదైన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అర్హులైన బాధితులకు పథకం ప్రయోజనాలు అందకుండా ఉండే పరిస్థితులు తలెత్తకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రభుత్వ, పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులు రోడ్డు ప్రమాద కేసులను నేషనల్ హెల్త్ అథారిటీకి చెందిన టీఎంఎస్ 2.0 పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఈ-డీఏఆర్ (eDAR) పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు అవసరమైన ధ్రువీకరణలు, ఆమోదాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ-డీఏఆర్‌లో ప్రతి ప్రమాద కేసు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి

ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు నమోదైన కేసులకు సంబంధించి ఆసుపత్రుల నుంచి వచ్చే ధ్రువీకరణ అభ్యర్థనలను పోలీసు అధికారులు వెంటనే పరిశీలించి ఈ-డీఏఆర్ పోర్టల్‌లో ఆమోదించాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రమాద కేసుల వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. ప్రమాద వివరాల నమోదు



లేదా పోలీసు ధ్రువీకరణలో జాప్యం కారణంగా బాధితులకు చికిత్స అందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని తెలిపారు.ఆసుపత్రులు సమర్పించిన చికిత్స క్లెయిమ్‌లను సంబంధిత పోర్టల్‌లో పరిశీలించి ఆమోదించిన అనంతరం, పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పీ ఎఫ్ యం ఎస్) ద్వారా ఆసుపత్రులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు టీఎంఎస్ యూఎంపీ పేయర్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన ఆమోదాలు అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బాధ్యతల మార్పిడి జరిగినప్పుడు పోర్టల్‌లో సంబంధిత అధికారి వివరాలు, జిల్లా అధికారిక ఈ-మెయిల్, మొబైల్ నంబర్లను వెంటనే నవీకరించాలని తెలిపారు. పథకం అమలులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నియమించిన ఫిర్యాదుల పరిష్కార అధికారి ద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

రోడ్డు ప్రమాద ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలి

ప్రతి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాల్లో ప్రమాదాల వివరాలు, బాధితులకు అందుతున్న వైద్య సేవలు, పెండింగ్ కేసులు, క్లెయిమ్‌ల ఆమోదం, ఆసుపత్రులకు నిధుల చెల్లింపులపై సమీక్షించాలని సూచించారు.జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారిని జిల్లా రోడ్డు భద్రతా కమిటీలో క్రియాశీల సభ్యుడిగా చేర్చి, ఈ-డీఏఆర్, పీఎం రాహత్ పోర్టళ్ల నిర్వహణకు అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని తెలిపారు. ఆరోగ్య, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, బాధితులకు చికిత్స పూర్తికాకముందే పథకానికి సంబంధించిన ప్రక్రియల కారణంగా ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి చేసే పరిస్థితి రాకుండా చూడాలని స్పష్టం చేశారు.పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నెక్ట్‌జెన్ ఎం-పరివాహన్ మొబైల్ యాప్ వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారం అందించడం, క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ సిబ్బంది ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలి

-ప్రతిరోజు 20 మందికి కుష్ట వ్యాధి సర్వే చేయాలి.
-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 24

మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ లో వారు పనిచేసే గ్రామాలలో ప్రతిరోజు ఉదయమే 20 ఇండ్లను సందర్శించి కుటుంబంలోని ప్రతి ఒక్కరికి మలేరియా టీవీ నిర్ధారణకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన ప్రతిపాదనలు డిఎంహెచ్ఓ కార్యాలయానికి పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్ అన్నారు. శనివారం నాడు పాల్వంచలోని డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లతో గ్రామాలలో చేపట్ట వలసిన కార్యాచరణ గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా పరీక్షలు జ్వరం వచ్చిన ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా ఆర్ డి టి లేదా మైక్రోస్కోపీ ద్వారా మలేరియా పరీక్షలు నిర్వహించాలని సూచించారు ప్రస్తుత నెలకు సంబంధించిన అన్ని రోగనిరోధక టీకాల కార్యక్రమాలను 100% పూర్తి చేయాలని, మీజిల్స్--రుబెల్లా (ఎం ఆర్) టీకాల కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, టీకాలు తీసుకోకుండా మిగిలిపోయిన పిల్లలు, మధ్యలో టీకాలు ఆపివేసిన పిల్లలను





గుర్తించి, వారికి టీకాలు అందేలా చూడాలని అన్నారు. కుష్ఠ వ్యాధి సర్వేలు క్షయవ్యాధి (టీబీ) ప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగాస్త్ర) టీబీ అనుమానిత కేసులకు సీరమ్ నమూనా సేకరణ, ఎక్స్‌రే పరీక్షలు సిబి నాట్ పరీక్షలు ఏ విధంగా నిర్వహించాలో పూర్తిస్థాయిలో సిబ్బందికి వివరించారు. ఎం పి హెచ్ ఎ లు వారి పరిధిలోని గ్రామాలకు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే ముందు ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తమ పరిధిలో ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య అవగాహన కల్పించాలని అన్నారు. భారత ప్రభుత్వం 2030 నాటికి టిబి వ్యాధిని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, ఆరోగ్య సిబ్బంది తమకు కేటాయించిన ప్రజలకు తప్పనిసరిగా టీబిపై అవగాహన ఆరోగ్య విద్య అందించాలని, కుష్ఠ వ్యాధి సర్వేకు సంబంధించిన సూచనలను కూడా తప్పనిసరిగా పాటించాలని, కుష్ఠ వ్యాధి సర్వేకు సంబంధించిన సూచనలు ఎం పి హెచ్ ఎ (పురుషులు) సిబ్బంది అందరూ ప్రతిరోజూ ఉదయం 6:00 గంటల నుంచి 9:00 గంటల మధ్య కనీసం 20 ఇళ్లను సందర్శించి, ఇంటింటి కుష్ఠ వ్యాధి సర్వే నిర్వహించి సర్వే నివేదికలను క్రమం తప్పకుండా డిఎంహెచ్వో కార్యాలయానికి సమర్పించాలని ఆయన అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవం -- 24 అక్టోబర్ 2026 ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా పోలియో వ్యాధి ప్రాముఖ్యత, పల్స్ పోలియో టీకాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. సమాజానికి ఆరోగ్య విద్య అందించాలి. పై సూచనలన్నింటినీ సిబ్బంది తప్పనిసరిగా, కచ్చితంగా పాటించి, తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసిఓ డాక్టర్ ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీధర్, పి ఓ డి టి డాక్టర్ రాందాస్, ఏ ఎం ఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎం కుమార్ స్వామి బదిలీ నిలిపివేయాలి.. ఎమ్మెల్యేకు వినతి

ఇల్లంతకుంట అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల ఏపీఎం కుమార్ స్వామి బదిలీని నిలిపివేయాలని కోరుతూ వీఓఏలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఏపీఎంగా కుమార్ స్వామి మంచి సేవలు అందిస్తున్నారని, ఆయన బదిలీతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బదిలీని నిలిపివేయాలని కోరారు.ు

విట్టోలి తాండలో చెత్తబుట్టల పంపిణీ



ముధోల్: 24అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని విట్టోలి తాండ గ్రామంలో చెత్తబుట్టలను సర్పంచ్ జయశ్రీ – కాంతారావు ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన చెత్తబుట్టలో తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి చెత్త బండిలో చెత్తను వేయాలని కోరారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త సేకరణ వాటి నిర్వహణపై గ్రామస్తులకు ఎంపీడీవో లవకుమార్ అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం వల్ల నీటిని పొదుపుగా ఉపయోగించాల న్నారు. ఇంకుడు గుంతలను ఏర్పా టు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో టీ-ఫైబర్ సేవలు

-జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24





జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో టీ-ఫైబర్ సేవలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో మెదక్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో టీ ఫైబర్ ఇంటర్నెట్ ఏర్పాటు చేయడంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ ఆదేశాల మేరకు ప్రైవేట్ ఇంటర్నెట్లను తొలగించి టి ఫైబర్ ఇంటర్నెట్ మారాలని ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు .ఇంట ర్నెట్ వినియోగం, వాటి సామర్థ్యం అన్ని ప్రభుత్వ కార్యాలయాలనుంచి సమగ్ర అంచనాల రూపొందించుకొని ఇంటర్నెట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ వో జోజి,ఈ.డీ.ఎం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి జమాల్ నియామకం



ఇల్లంతకుంట అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ జమాల్ ను మరోసారి నియమించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ మాట్లాడుతూపార్టీ కోసం అహర్నిశలు పని చేస్తానని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.అదేవిధంగా ఇల్లంతకుంట టౌన్ అధ్యక్షుడిగా మహమ్మద్ ఫహీం కు టౌన్ ప్రెసిడెంట్ నియామక పత్రాన్ని అందజేశారు.తమ నియామకానికి సహకరించిన మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ , మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి , మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీసీల మధ్య చిచ్చు పెడితే సాహించేదిలేదు

-తెలంగాణబీసీ హక్కుల నేత,సుంకేట.పోశెట్టి

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)



తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42శాతం రిజర్వేషన్ లు అమలు చేయక పోవడం, రేవంతరెడ్డి ప్రభుత్వం, చేత కాని పనికి నిదర్శనమని, తెలంగాణబీసీ. ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లా కన్వీనర్, సుంకేట. పోశెట్టి అన్నారు. ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఒక వైపు బీసీలకిచ్చిన హామీలను నేరవేర్చడం చేత కాక, బీసీల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బహిరంగ సవాల్ చేస్తున్నాం. మీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటె, రాష్ట్ర జనాభలో సగ భాగంలో ఉన్న బీసీలకు నిర్ణయ అధికారాలతొ కూడిన ముఖ్య మంత్రి పదవి కేటాయించి, బీసీ. డి. లొ ఉన్న ముదిరాజ్ సోదర కులాలకు బీసీ. ఏ. కులాలలో చేర్చడం గురించి మాట్లాడు. ఒకవేళ మీ ప్రభుత్వం బీసీ. డి లొ ఉన్న సోదర ముదిరాజ్ కులాలకు బీసీ. ఏ. లొ చేర్చక ముందు, బీసీ. ఏ. కులాల ప్రధాన డిమాండ్లయిన, ఎస్. సి. ఎస్. టి. జాబితాలో చేర్చి, బీసీ. ఏ . జాబితలొ ఉన్న వారినందరికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగిన తరువాత, ఇతర ఏకులాలను బీసీ. ఏ.జాబితాలో చేర్చిన మాకు సమస్య లేదు. ఎందుకంటే.. బీసీ ఏ లొ యాచాకులు, సేవ కులాలు, సంచార జాతులు ఉన్నారు కనుక. ఇక పోతే బీసీలోని అత్యంత వెనుక బడిన కులాలైన, ఏ. గ్రూపులో ఉన్న వారి కోసం... విద్యా. ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ. రంగాల న్నిటిలో సమన్యాయం చేయాలని, సుంకేటపోశెట్టి డిమాండ్ చేశారు.లేని యెడల.. బీసీ. ఏ కులాలందరం కల్సి పెద్ద ఎత్తునఉద్యమిస్థామని ఆయన హేచ్చరించారు.

ప్రభుత్వ శాఖల నిర్మాణాలకు ఆమోదిత ఇసుకను మాత్రమే వాడాలి


-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణాలన్నింటికీ ప్రభుత్వ ఆమోదిత ఇసుక మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, వివిధ శాఖల అభివృద్ధి పనులు, నిర్మాణాలలో ఇసుక వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి పనికి చట్ట ప్రకారం మాత్రమే ఇసుకను పొందాలన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇతర మార్గాల్లో ఇసుక సేకరించి వాడటాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని అన్నారు. నిర్మాణ పనులకు ఇసుకను పొందే మార్గాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులు పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. నాసిరకం ఇసుక వాడటం వల్ల నిర్మాణాల్లో నాణ్యత లోపాలు తలెత్తుతాయని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కూడా పారదర్శకంగా ఇసుక పొందాలని చెప్పారు. ఆయా నిర్మాణ పనుల్లో ఇసుక కొరత తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, మైనింగ్ అధికారి తిరుపతి రావు, ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, అనిల్, హౌసింగ్ పిడి శ్రీనివాస్, సిపిఓ గంగారెడ్డి, ఈడబ్ల్యుఐడిసి డిప్యూటీ ఈఈ గంగాధర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలి



-పిఆర్టియు టి.ఎస్ జగిత్యాల శాఖ జిల్లా విద్యాధికారికి వినతిపత్రం

జగిత్యాల, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

అక్టోబర్ 10 వ తేదికి రెండు సంవత్సరాల సేవా కాలం పూర్తి చేసుకున్న డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల సర్వీస్ బుక్ వెరిఫికేషన్ చేసి స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని జిల్లా విద్యాధికారి రాము కు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యల్ల అమర్నాథ్ రెడ్డి బోయినిపెల్లి ఆనంద్ రావు వినతి పత్రం అందజేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

-కాళేశ్వరం ప్రాజెక్టుతోనే హైదరాబాద్‌తో పాటు పరిశ్రమలు, వ్యవసాయానికి నీటి సరఫరా..

-బిఆర్ఎస్ నేతలు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్‌హౌస్‌లను బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద గౌడ్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సందర్శించి పరిశీ లించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...

హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరాకు సంబ ంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఆం దోళన కలిగిస్తున్నాయని అన్నారు. నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నాయని పేర్కొన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సమకూర్చుకోవడం ప్రజలకు ఆర్థిక భారంగా మారు తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముం దు హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరా కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఖాళీ బిందెలతో జలమండలి కార్యాలయం ఎదుట నిరస నలు తెలిపిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలతో కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలతో పాటు పరిశ్రమలకు, వ్యవసాయానికి నీటిని అందించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నా రు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం సాగునీరు, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. ప్రస్తుతం హైదరా బాద్‌లో తాగునీటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చ ర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన పాలనాపరమైన లోపాలను సరిదిద్దుకోవాల్సింది పోయి, ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేస్తూ ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజ ల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచిం చారు. ప్రభుత్వానికి ప్రజల సమస్యలు తెలియ జేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం, ఇంటెలి జెన్స్ వ్యవస్థపై కూడా ఉందని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. పతిపక్ష నాయకులపై బెదిరింపులకు దిగడం కాకుండా, ప్రజ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం పీఎం రాహత్ పథకం


-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

పీఎం రాహత్ (ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్మెంట్) పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సంబంధిత శాఖల ఉన్నతాధికా రులతో కలిసి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశంలో భాగంగా రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందిం చడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధానం, నిధుల విడుదల ప్రక్రియపై చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించడానికి పోలీస్ ఆమోదిత కేసులకు గరిష్టంగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రమాదం తర్వాత బాధితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఈ సమయంలో వేగంగా స్పందించాలని అన్నారు. ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం



చేసుకొని, జిల్లా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణకు, బాధితుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయడానికి టీఎంఎస్ 2.0 పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశా రు. జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితుల చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజ లలో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అన్నా రు. అత్యవసర సేవల కోసం 112, సిసిటిఎన్ఎస్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ద్వారా బాధితు లకు వేగవంతమైన సేవలు అందుతాయని వివరిం చారు. ప్రతి జిల్లాలోనూ ఈ పథకం అమలును కలెక్ట ర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం



నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రమాద సమాచా రం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెంటనే అప్రమత్తమవ్వాలని అన్నారు. నగదు, బాదితుల సమాచారం అందుబాటులో లేని కారణంగా వైద్యసే వలు నిరాకరించకూడదన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని తెలిపారు. ఈ వీసీలో రవాణా శాఖ అధికారి చక్రవర్తి,రవి తేజ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:

పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ... సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మురికి కాలువల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను బహిరంగ ప్రదేశాలలో పేరుకు పోయిన చెత్తకుప్పలను తొలగిస్తూ మురికి కాల్వలను పూడిక తీస్తూ నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నెహ్రూ నగర్, సుభాష్ నగర్, గాంధీనగర్ లా మీదగా ప్రవహిస్తున్న ప్రధాన మురికి కాలువలో పేరుకుపో యిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మురికి షీల్డ్ ను, కాల్వ వెంట పెరిగిన పిచ్చి మొక్కలను మొదలగు పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టడం జరిగిందని అన్నారు.. ప్రతి ఒక్కరూ నా ఊరి శుభ్రత నా బాధ్యత అనే సిద్ధాంతాన్ని పాటిస్తూ సిరిసిల్లను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వాములు కావాలని మురికి



కాలువలలో బహిరంగ ప్రదేశాలలో చెత్తను పడవేయ కుండా తమ ఇంటి నుండి ,వ్యాపార సముదాయాల నుండి ఉత్పత్తి అయ్యే చెత్తను ప్రభుత్వ నియమ నిబ ంధనల ప్రకారం తడి, పొడి, సానిటరీ ప్రమా దకరమైన చెత్తలుగా విభజించి మున్సిపల్ చెత్త సేక రణ వాహనాలకు అందించి అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడాన్ని ప్రతి ఒక్కరూ వ్యతి రేకిస్తూ స్వచ్ఛత నియమాలను పాటిస్తూ సిరిసిల్లను ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దిలా ప్రతి ఒక్కరూ వారి వంతు కృషి చేయాలని అన్నారు.. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసే వారిని గుర్తించి పురపాలక సం ఘం ద్వారా వారికి జరిమానాలు విజిస్తామని అన్నా రు.. అనంతరం మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో అధికారులతో కలిసి ప్రధాన మురికి కాలువ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తిరిగి కాలువలోని శిల్టు తొలగించేలా చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు..ఈ పర్యటనలో వైస్ చైర్మన్ దార్ల సందీప్ , విప్ బుర్ర మల్లికార్జున్ , కౌన్సిలర్ సభ్యులు దార్ణం అరుణ లక్ష్మీనారాయణ , గుండ్ల పల్లి నీరజ పూర్ణ చందర్ , బుర్ర నారాయణ గౌడ్ , గుడ్ల శ్రీనివాస్ , ఎలుక వెంకటేశం , మెరుగు మంజుల శ్రీనివాస్ , బత్తుల రమేష్ , సెస్ డైరెక్టర్ దార్ణం లక్ష్మీనారాయణ , బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్య క్షులు జిందం చక్రపాణి , విశ్వనాథ స్వామి దేవాల యం మాజీ డైరెక్టర్ బూర భాస్కర్, గుండ్లపల్లి గౌతమ్, కోడం శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ నరసిం హస్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ మొదలగు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

నీటి ఎద్దడి ముంచుకొస్తోంది.. వృథాకు కళ్లెం వేయాల్సిందే

-నీటి వృథాకు కళ్లెం.. బోర్లకు ఆరు నెలలు బ్రేక్!

-కుత్బుల్లాపూర్‌లో అధికారుల సమీక్ష.. ఆరు నెలల పాటు కొత్త బోర్లు వద్దు..

-వాషింగ్ సెంటర్లు, వాటర్ ఫిల్టర్ యూనిట్లకు కీలక సూచనలు.. ప్రతి చుక్కనూ ఒడిసిపట్టుకోవాలని పిలుపు

-ప్రజల అవసరాలకు నీరేది? వృథాను అరికట్టడమే పరిష్కారమా?

-ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాల్సిన సమయం

-కుత్బుల్లాపూర్‌లో అధికారుల సమీక్ష.. వాషింగ్ సెంటర్లు, ఫిల్టర్ యూనిట్లకు కీలక సూచనలు


తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:

పెరుగుతున్న నీటి అవసరాలు, భూగర్భ జలాలపై ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని నీటి వృథాను అరికట్టడంపై అధికారులు దృష్టి సారించారు. కుత్బు ల్లాపూర్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వాషింగ్ సెంటర్లు, వాటర్ ఫిల్టరేషన్ యూనిట్లు నీటిని పొదుపుగా వినియోగించాలని, అనవసరంగా వృథా చేయరాదని సూచించారు. కొత్త బోర్ల తవ్వకాలను ఆరు

నెలల పాటు నిలిపివేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఎస్ఈ సక్కుబాయ్, వాటర్ వర్క్స్ ఈడీ, సర్కిల్ డీసీలు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు..!!

కుత్బుల్లాపూర్ పరిధిలో పెరుగుతున్న జనాభా, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య అవసరాలతో నీటి వినియోగం పెరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలపై ఆధారపడాల్సి వస్తుండటంతో నీటి సంరక్షణ ప్రాధాన్యం సంతరించుకుంది. వాషింగ్ సెంటర్లు, ఫిల్టరేషన్ యూనిట్లలో నీటి వృథాను నియంత్రించడంతో పాటు, సాధ్యమైన చోట శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించే



విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ఆదేశాల అమలే కీలకం..!!

వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్వహణ, పైప్‌లైన్ లీకేజీల నివారణతో పాటు నీటి సరఫరాలో అంతరాయాలు ఎదుర్కొంటున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి. నీటి కొరత ఏర్పడితే ట్యాంకర్లపై ఆధారపడే కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఉంది. అందువల్ల నీటి వృథాను అరికట్ట డంతో పాటు ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. నీటి పొ దుపు కేవలం అధికారుల బాధ్యతే కాకుండా ప్రజలం దరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది.

శ్రీనగర్‌లో ఘనంగా చిన్నారి పుష్పాలంకరణ వేడుక

-చిన్నారిని ఆశీర్వదించిన ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు తాటి కృష్ణ

ములుగు జిల్లా, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):



ములుగు జిల్లా మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామంలో బైకాని మహేందర్ యాదవ్ కుమార్తె పుష్పాలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుక సందడిగా సాగింది. ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి ములుగు నియోజకవర్గ బీ ఆనందాన్ని నింపడంతో పాటు బంధుమిత్రుల మధ్య ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, మల్లంపల్లి మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు చీదర సంతోష్, బత్తోజు ద్రోణాచారి, సురేందర్, సురేష్, కార్తీక్, మండల యువజన అధ్య క్షుడు మొర్రి రాజు యాదవ్, యువజన నాయకులు రేణిగుంట్ల సురేష్, వార్డు సభ్యుడు ఎండీ పాషా, యూ త్ నాయకుడు నక్క సునీల్, మంగపేట బీఆర్ఎస్ నాయకులు దంతనపల్లి నరేందర్, మాజీ ఎంపీటీసీ మూగల రమేష్, జాడి కృష్ణ, గాదె శ్రీనివా సచారి, కందుకూరి నాగసాయి, ఇతర బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

నందిపాడు జంక్షన్ అండర్ పాస్ కు 37.95 కోట్లు మంజూరు

-మిర్యాలగూడ పట్టణానికి అండర్ పాస్ తెచ్చిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు...పోలగాని వెంకటేష్ గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 24:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని జిల్లా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పోలగాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్పల్లి అద్దంకి రోడ్డు మీద నందిపాడు దగ్గర వియుఎఫ్ అండర్ ప్రోస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రిని ఒప్పించి 38కోట్ల రూపాయల బడ్జెట్ని జీవో కాపీని తీసుకొచ్చిన మహానీయుడు అని కొనియాడారు. ఆ జంక్షన్లో ఇప్పటి వరకు మూడు సంవత్సరాలలో 18మంది చనిపోయారు. ఆ విధంగా యాక్సిడెంట్ అయితున్నాయి అనే ఉదేశ్యంతో నందిపాడు గ్రామాలకు వెళ్ళటానికి అక్కడ ఫంక్షన్ హాల్ ఉండడంతో ఫంక్షన్ కు వెళ్లే జనానికి తీవ్ర ఇబ్బంది జరుగుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆ యొక్క బ్రిడ్జిని సాంక్షన్ చేయించడం జరిగింది. ఆ యొక్క బ్రిడ్జిని సాంక్షన్ చేపించినందుకు గాను ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ముందుండాలని ప్రతి మారుమూల గ్రామాలకి రోడ్లు వేయించి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు.

భూముల రీసర్వే మొదటి దశ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలి

-సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)





భూముల రీసర్వే మొదటి దశ ప్రక్రియను వేగవంతం చేయాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియ పురోగతిపై శనివారం సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. భూ రీసర్వే మొదటి దశలో అన్ని జిల్లాల్లో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాలలో సర్వే పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్వే పనులకు అవసరమైన ప్రణాళిక రూపొందించుకొని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అవసరమైన సిబ్బంది, సాంకేతిక వనరులు, యంత్ర పరికరాలను సమకూర్చుకొని నిర్ణీత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సర్వే పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ, పనుల పురోగతికి అనుగుణంగా బృందాలను కేటాయించాలని తెలిపారు. సర్వే సిబ్బందికి అవసరమైన శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత్వం అందించి పనులు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రామాల వారీగా సర్వే లక్ష్యాలను నిర్దేశించుకొని, ప్రతిరోజూ చేపట్టిన పనులు, మిగిలి ఉన్న పనుల వివరాలను సమీక్షించాలని చెప్పారు. సర్వే పనుల్లో వెనుకబడిన గ్రామాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక దృష్టి సారించి పనుల వేగం పెంచాలని తెలిపారు. భూ రీసర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూ సరిహద్దులకు సంబంధించిన సమస్యలు, భూ రికార్డుల్లో వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక ఇబ్బందుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహణకు ఆటంకాలు ఏర్పడకుండా రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అవసరమైన చోట సంబంధిత భూయజమానులకు సర్వే ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా వాటి పరిష్కారానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూ రీసర్వే పనులకు అవసరమైన యంత్ర పరికరాలు, సాంకేతిక పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాలను జిల్లా స్థాయిలో ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. సర్వే బృందాలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరికరాల కొరత కారణంగా పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. భూ రీసర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. భూ రీసర్వే ప్రక్రియ ద్వారా భూములకు సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు, భూ రికార్డుల్లో పారదర్శకత పెంపొందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అన్ని జిల్లాల్లో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదటి దశలో చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియ వివరాలను కమిషనర్ కు తెలియజేశారు. ఇటీవల అదనపు సర్వే యంత్రాలు సమకూర్చుకున్నట్లు వివరించారు. రీ సర్వే ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అన్నారు. జిల్లాలో సంబంధిత అధికారుల సమక్షంలో రీ సర్వే ప్రక్రియ సజావుగా జరుగుతుందని చెప్పారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సర్వేను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్ విభల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో మధుసూదనాచారి చేతుల మీదిగా విజయనంది పురస్కారం అందుకున్న మూసా అలీ ఖాన్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 24:(తెలంగాణ పత్రిక):-



విజయదశమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం రవీంద్ర భారతి మెయిన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగిన విజయదశమి విజయనందీ పురస్కారాలు కార్యక్రమం గొల్ల కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ఎమ్మెల్సీ శ్రీ సిరికొండ మధుసూదనా చారి చేతుల మీదుగా విజయనంది పురస్కారాన్ని అందుకున్న మిర్యాలగూడ నటుడు సామాజికవేత్త ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ డాక్టర్ మూసా అలీ ఖాన్ మిర్యాలగూడ కార్యక్రమ నిర్వాహకులు శ్రీ గొల్ల కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో డాక్టర్ మూసా అలీ ఖాన్ విజయనంది పురస్కారాన్ని అందుకోవటం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మాజీ తొలి తెలంగాణ ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప కార్యక్రమాలు ఎల్లప్పుడూ జరుగుతూ ఉండాలని నూతన కళాకారులను ప్రోత్సహిస్తున్న కళాకారులను గౌరవిస్తున్న కళాపోషకులకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజే శారు. డాక్టర్ మూసా అలీఖాన్ మిర్యాలగూడ మాట్లాడుతూ తెలంగాణ తొలి ఎమ్మెల్సీ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని విజయనంది పురస్కారాన్ని అందించటం చాలా గర్వంగా ఉందని మాలాంటి కళాకారులను గుర్తించి మా సేవలను గుర్తించి అవార్డులతో బంగారు పతకాలతో శాలువాలతో మెమొంటోలతో సత్కరిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 24:(తెలంగాణ పత్రిక):-

పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రజల ప్రాణ రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే మహత్తర సేవ అని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులతో పాటు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డివిజన్ పోలీస్ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రక్తదాన దాతలు తదితరులు పాల్గొన్నారు.ం

బాధిత కుటుంబాలకు డా. పగడాల పరామర్శ

-ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):





ఆత్మకూరు మండలంలో ఇటీవల మృతి చెందిన ఉప్పుల లింగమూర్తి, గంటా ప్రమీలతో పాటు పెంచిక లపేట గ్రామానికి చెందిన పసుల లక్ష్మీనర్సు కుటుంబాలను డా. పగడాల కాళీప్రసాద్ రావు పరామర్శి ంచారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, దామెర అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, మాజీ జడ్పీటీసీ టీంగిలికారి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దిమ్మదుర్తిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

-దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మంజూరు చేయాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం దిమ్మదుర్తి గ్రామంలో కలెక్టర్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో పలు ఇళ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి బంగారు ఆభరణాల అపహరణ కేసును 24 గంటల్లో ఛేదించిన చేవెళ్ల పోలీసులు

-90 ఏళ్ల వృద్ధురాలి నుంచి బంగారు గుండ్లు లాక్కొని పరారీ.. ది నిందితురాలు అరెస్ట్, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)

ఇంట్లో ఒంటరిగా ఉన్న 90 ఏళ్ల వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకుని, ఆమె ధరించిన బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారైన నిందితురాలిని చేవెళ్ల పోలీసులు 24 గంటల్లోనే అరెస్టు చేశారు. నిందితురాలిని న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామానికి చెందిన వెంకటమ్మ (90) తన పాత ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నారు. ఆమె కోడలు సంకూరి అనిత అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తూ ప్రతిరోజూ ఉదయం అత్తకు భోజనం పెట్టి విధులకు వెళ్తుంటారు. ఈ క్రమంలో అక్టోబర్ 23న ఉదయం కూడా భోజనం పెట్టి విధులకు వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో గ్రామానికి చెందిన వ్యక్తి ఫోన్ చేసి, గుర్తుతెలియని మహిళ వెంకటమ్మ ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయినట్లు సమాచారం అందించాడు. వెంటనే ఇంటికి చేరుకున్న అనిత విచారించగా, వృద్ధురాలు భోజనం చేస్తుండగా ఓ మహిళ ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలిసింది. జుట్టు సరిచేస్తున్నట్లు నటిస్తూ అదును చూసుకుని, వృద్ధురాలి వద్ద ఉన్న సుమారు ఒక తులం బంగారు గుండ్లను బలవంతంగా లాక్కొని పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన చేవెళ్ల పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి, నిందితురాలిని కందవాడ గ్రామానికి చెందిన బైండ్ల బాలమ్మ (53)గా గుర్తించారు. కేసు నమోదైన 24 గంటల్లోనే ఆమెను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

గతంలోనూ నేరారోపణలు ఉన్నట్లు గుర్తింపు

పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో నిందితురాలికి గతంలో హత్య, దొంగతనం కేసులతో సంబంధం ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. ఈ అంశాలపై మరిన్ని వివరాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి వెల్లడించారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం

-భీమిడి లింగారెడ్డి సౌజన్యంతో



వలిగొండ, అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వర్కట్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మీసాల శివాజీ తాత మీసాల పెద్ద నర్సింహా మృతి చెందడం పట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బీమిడి శైలజ, లింగారెడ్డి సహకారంతో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మీసాల పెద్ద నర్సింహా మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజలకు ఆపద వచ్చినప్పుడు తమ వంతు సహాయం అందించేందుకు కాంగ్రెస్ నాయకులు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ బంగారి మహిపాల్ పాల్గొన్నారు. అలాగే మీసాల యాదయ్య, కందుకూరి శ్రీకాంత్, మీసాల ప్రసాద్, కందుకూరి వంశీ పాల్గొన్నారు. మీసాల రామకృష్ణ, పల్లెర్ల శ్రీకాంత్, మీసాల ఈశ్వరయ్య, శివ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. బంగారి నర్సింహా, మీసాల శ్రీను, నరేష్, నవీన్, పల్లెర్ల శ్రీను, బంగారి పెద్ద నర్సింహా, కిన్నెర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం సర్పంచ్ సతీష్

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 24




ఓదెల మండల కేంద్రంలో గొల్లపల్లిలో నూతన ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించిన సర్పంచ్ సతీష్ కనకిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ంలోని గొల్లపల్లి తారకరామ కాలనీలో చాలా కాలం నుండి లో వోల్టేజీ కరెంటు సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్న సమస్యను స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకు వెళ్లడంతో సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపించాలని ఆదేశించడంతో విద్యుత్ ఏడి రవీందర్ రెడ్డి మరియు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి దాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు అంతేకాకుండా గ్రామంలో ఎప్పటికప్పుడు సమస్యలు తమ దృష్టికి గ్రామస్తులు తీసుకురా వాలని వాటిపై వెంటనే స్పందించి పరిష్కరించే ందుకు నా వంతు తప్పకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్ర మంలో విద్యుత్ ఏడి రవీందర్ రెడ్డి ఏఈ నాయక్ లైన్మెన్ రాజయ్య చంద్రశేఖర్ వార్డు సభ్యులు అశోక్ రాజారాం మంగ సదానందం రామి నేని శంకరయ్య రాజయ్య గట్టయ్య వంగ రాజమల్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం

అందించడంలో పీఎం రాహత్ పథకం కీలక పాత్ర పోషిస్తుంది

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)



పీఎం రాహత్ (ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్మెంట్) పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధానం, నిధుల విడుదల ప్రక్రియపై చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించడానికి పోలీస్ ఆమోదిత కేసులకు గరిష్టంగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రమాదం తర్వాత బాధితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఈ సమయంలో వేగంగా స్పందించాలని అన్నారు. ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం చేసుకొని, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణకు, బాధితుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయడానికి టీఎంఎస్ 2.0 పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితుల చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలలో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అన్నారు. అత్యవసర సేవల కోసం 112, సిసిటిఎన్ఎస్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ద్వారా బాధితులకు వేగవంతమైన సేవలు అందుతాయని వివరించారు. ప్రతి జిల్లాలోనూ ఈ పథకం అమలును కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెంటనే అప్రమత్తమవ్వాలని అన్నారు. నగదు, బాదితుల సమాచారం అందుబాటులో లేని కారణంగా వైద్య సేవలు నిరాకరించకూడదన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి



-నర్మెట జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా పదో తరగతి గ్రాడ్యుయేషన్ వేడుకలు

-74 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

-జిల్లా టాపర్ అమూల్యా రెడ్డికి రూ.10 వేల నగదు బహుమతి

సంగుసూరు, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):

విద్యార్థుల జీవితంలో పదో తరగతి కీలక మైలురాయి. ఈ దశలో సాధించిన విజయం భవిష్యత్తుకు పునాది వేస్తుంది. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు, విద్యావేత్తలు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2025--26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందాన్ని నింపాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల ఇంచార్జి విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా పరిషత్ సీఈవో, సిద్ధిపేట జిల్లా ఇంచార్జి విద్యాధికారి సి.రమేశ్, సుచిర్ ఇండియా చైర్మన్ డాక్టర్ కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి వారు ప్రసంగించారు. చదువుతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులతో పాటు, గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని చెప్పారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

దాతల సహకారంతో విద్యార్థులకు సౌకర్యాలు

విద్యార్థుల అవసరాలను గుర్తించి సుచిర్ ఇండియా గ్రూప్ అందించిన రూ.2.25 లక్షల నిధులతో పాఠశాలలో ప్రత్యేక మరుగుదొడ్లను నిర్మించారు. దివ్యాంగ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ మరుగుదొడ్లను ముఖ్య అతిథులు ప్రారంభించారు. పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని సీఈవో, జిల్లా ఇంచార్జి విద్యాధికారి సి.రమేశ్ పేర్కొన్నారు.



74 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

ఈ సందర్భంగా గత పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన 74 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. తమ విద్యాభ్యాసంలో మరో కీలక దశను పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్లు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కృషిని ఉపాధ్యాయులు, అతిథులు అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.

జిల్లా టాపర్ అమూల్యా రెడ్డికి రూ.పది వేల నగదు బహుమతి

పదో తరగతి పరీక్షల్లో 587 మార్కులు సాధించి సిద్దిపేట జిల్లా టాపర్‌గా నిలిచిన రేకులపల్లి అమూల్యా రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. సుచిర్ ఇండియా చైర్మన్ డాక్టర్ కిరణ్ ఆమెకు నగదు బహుమతిని అందజేశారు. భవిష్యత్తులోనూ ఇదే పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. అమూల్య సాధించిన విజయం జిల్లాకు గర్వకారణమని పలువురు ప్రశంసించారు.


ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ నాయకులు కూతురు రాజిరెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, ఉప్పాల నారాయణ, అజీత్, శ్రీనివాస్, మాజీ పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ వెంకన్న, ఉపాధ్యాయులు సత్యనారాయణ, కనకయ్య, అనుమాండ్ల జనార్ధన్ రెడ్డి, ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి నర్ర భాస్కర్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలపై చర్చిస్తూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.





కామారెడ్డి జిల్లా చరిత్రలో మొదటిసారిగా ఒకే రోజు 435 యూనిట్ల రక్తాన్ని సేకరించి పోలీసు శాఖ రికార్డు సృష్టించింది

కామారెడ్డి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఈ రికార్డు స్థాయి రక్త సేకరణ జరిగింది. ఈ ఘనతకు గాను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కి తలసేమియా సికిల్ సెల్ పురస్కారాన్ని అందజేశారు. ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు ఎండి జమీల్ అహ్మద్ లు ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎప్పుడూ 435 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరగలేదు. ఈ రోజు చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సహకారం జిల్లా పోలీసు శాఖ యంత్రాంగం సహకారంతో తలసేమియా బాధిత చిన్నారుల కోసం, ప్రభుత్వ వైద్యశాలలో పేషెంట్ల కోసం రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇది వారి కుటుంబాలకు ఎంతగానో తోడ్పడుతుంది. రక్తం దొరకక ఎంతోమంది తలసేమియా చిన్నారులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. వారి ప్రాణాలను కాపాడడం కోసం ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఎస్పి నిర్వాహన అభినందించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

మహిళలు విద్యావంతులైతేనే సమాజాభివృద్ధి సాధ్యం

-తెలంగాణలోనే తొలిసారిగా ఫరూక్‌నగర్‌లో ఉర్దూ భాషా అభ్యసన కార్యక్రమం ప్రారంభం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)

మహిళా అక్షరాస్యతను పెంపొందించి, ప్రతి ఒక్కరికీ విద్యను చేరువ చేయడమే ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ పరిధిలోని ఫరూక్‌నగర్‌లో తెలంగాణలోనే తొలిసారిగా ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఉర్దూ భాషా అభ్యసన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు చదువుపై ఆసక్తి పెంచుకొని అక్షరాస్యత సాధించాలని పిలుపునిచ్చారు. వచ్చే మార్చి నెలలోగా రంగారెడ్డి



జిల్లాలో 5,500 మంది పురుషులు, మహిళలకు విద్య అందించాలనే లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సెమినా మహిళా సేవా మండలి, ఆలియా సుల్తానా సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, ఫరూక్‌నగర్ తహసీల్దార్ నాగయ్య తదితరులు పాల్గొని ఉర్దూ అభ్యసన పుస్తకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఆలియా సుల్తానా మాట్లాడుతూ తన సహకారంతో వెయ్యి మందికి ఉర్దూ భాష నేర్పించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఉర్దూ భాషను ప్రతి ఇంటికీ చేరవేసి మహిళల్లో భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, తమ పిల్లల భవిష్యత్తు కోసం విద్యకు ప్రాధాన్యత ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ న్యాయవాది సబియా సుల్తానా, మెప్మా సిబ్బంది ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యార్థులు జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

- వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి.

- జిల్లా విద్యాశాఖ అధికారి విజయసాగర్.

- ఉత్సాహంగా జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల క్రీడలు.

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24

జిల్లా విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో ప్రతిభ చాటి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయసాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల ముగింపు ఉత్సవానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై బాలుర కబడ్డీ ఫైనల్స్ మ్యాచ్లో ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లా క్రీడాకారులను ముందు వరుసలో నిలిపేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పి ఎం శ్రీ పాఠశాలల క్రీడా పోటీలను విజయవంతం చేయడంలో తమ వంతు పాత్రను నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులందరినీ అభినందించారు. జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు విద్య తో పాటు క్రీడలు ముఖ్యమే అని సూచించారు. క్రీడల్లో రాణించేవారు చదువులోనూ ముందు వరుసలో నిలుస్తారన్నారు. జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్ కార్యదర్శి నివేదిక సమర్పిస్తూ జిల్లాలోని 22 పాఠశాలల నుంచి దాదాపు 1000 మంది విద్యార్థులు, 70 మంది ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్, మేనేజర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థులకు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో అండర్ 17 వయసు విభాగంలో పోటీలను నిర్వహించామన్నారు. కబడ్డీ క్రీడాంశంలో విజేతలుగా నిలిచిన జట్లు నేరుగా వచ్చేనెల 4, 5 తేదీలలో హైదరాబాదులో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పీఎం శ్రీ పాఠశాలల కబడ్డీ పోటీలలో జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు బాబు శ్రీనివాస్, అంతటి శంకరయ్య, కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర కోకో అసోసియేషన్ రిఫరీస్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాష్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు వీరన్న, ఎండి యూనిస్ పాషా, డి వీరపాల్ రెడ్డి, కే సమ్మయ్య, పోతన శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, హరికిషన్,



అంతడుపుల శ్రీనివాస్, ఎం చంద్రశేఖర్, కట్ట సంతోష్, వి శ్రీలత, శ్రీలక్ష్మి, రేణుక, రమేష్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం జిల్లా ఎస్ ఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.

పోటీల విజేతలు..

ఖో ఖో బాలుర విభాగంలో జిహెచ్ఎస్ ధనగర్ వాడి ప్రథమ స్థానం, టి జి ఎం ఎస్ గంగాధర ద్వితీయ స్థానాలు సాధించాయి. బాలికల విభాగంలో టీజీ ఎంఎస్ గంగాధర ప్రథమ స్థానం, టి జి ఎం ఎస్ గన్ ముకుల ద్వితీయ స్థానం సాధించాయి. వాలీబాల్ బాలుర విభాగంలో టీజీ ఎంఎస్ ఎలగందల్ ప్రథమ స్థానం, పిజిఎంఎస్ రుక్మాపూర్ ద్వితీయ స్థానం సాధించగా బాలికల విభాగంలో టీజీ ఎంఎస్ గంగాధర ప్రథమ స్థానం టి జి ఎం ఎస్ ఎలగందల్ ద్వితీయ స్థానాలను సాధించాయి. కబడ్డీ బాలుర విభాగంలో జెడ్పి.హెచ్ ఎస్ గన్నేరువరం ప్రథమ స్థానం, టీజీ ఎంఎస్ గంగాధర ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో ఎం జె పి తిమ్మాపూర్ ప్రథమ స్థానం టిఎస్ ఎంఎస్ గంగాధర ద్వితీయ స్థానాలను సాధించాయి.

ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టాలి

-నీటి సంరక్షణతో పాటు రైతులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,అక్టోబర్ 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాభిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో జయరాం జి (ఉపాధి హామీ)పథకం కింద కొనసాగుతున్న వ్యక్తిగత వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు, పంటలకు అవసరమైన సాగునీటి లభ్యతకు వ్యవసాయ క్షేత్ర చెరువులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నీటి లభ్యతను పెంచుకోవడంతో పాటు పంటల దిగుబడిని మెరుగుపరుచుకోవడానికి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు సింగిని భిక్షపతి తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టడాన్ని కలెక్టర్ అభినందించారు. ఇతర రైతులు కూడా ఈ విధంగా ముందుకు రావాలని సూచించారు. అనంతరం వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో కలెక్టర్ మాట్లాడి, పనుల పురోగతి, కల్పించిన పని దినాలు, పనులు ప్రారంభించిన తేదీ, కూలీల వేతనాల చెల్లింపుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు పరిమాణం, లోతు తదితర వివరాలను పరిశీలించారు. జయరాంజిపథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామంలోని ఇతర రైతులు కూడా తమ వ్యవసాయ భూముల్లో వ్యవసాయ క్షేత్ర చెరువుల నిర్మాణానికి ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ దామోదర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎంపీడీఓ సవిత రెడ్డి, ఏడీఏ అపర్ణ, గ్రామ సర్పంచ్ సాయాగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాజాగౌడ్, మండల అధికారులు, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




కమిషనర్ సార్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు

కామారెడ్డి ,అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కమిషనర్ ఆదేశాల మేరకు, స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కామారెడ్డి జిల్లాభిక్కూర్ లోని పలు స్వీట్ షాపుల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీల్లో భాగంగా కొన్ని దుకాణాల్లో గడువు తీరిన ఆహార పదార్థాలు గుర్తించడం జరిగింది. వాటిని అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. అపరిశుభ్ర వాతావరణం కలిగి ఉన్న దుకాణాలకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అనుమానాస్పదంగా ఉన్న ఆహార నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం ప్రయోగశాలకు పంపడం జరిగింది. ఆహార పదార్థాలను తయారు చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని





సూచించడం జరిగింది. ప్రయోగశాల నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోబడును అని అధికారులు తెలిపారు.

ముప్పారం--వేములవాడకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం



ధర్మసాగర్, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):

ముప్పారం గ్రామం నుంచి వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను శనివారం హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, సర్పంచ్ గుంటిపల్లి రేణుక ప్రారంభించారు. హుస్నాబాద్ డిపో నుంచి మల్లంపల్లి, మల్లారం, కొత్తకొండ, వేలేరు, కమ్మరిపేట మీదుగా ముప్పారం చేరుకుని రాత్రి బస్సు ఇక్కడే నిలిచి ఉంటుంది. ఉదయం 6:30 గంటలకు ముప్పారం నుంచి బయలుదేరి కరీంనగర్ మీదుగా ఉదయం 10 గంటలకు వేములవాడకు చేరుకుంటుంది. ఈ సర్వీస్‌తో భక్తులకు, ప్రయాణికులకు సౌకర్యం కలగనుంది.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ నాయక్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పన్న, ఎంపీడీవో అనిల్, ఎమ్మార్వో బావుసింగ్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, గ్రామ తొలి సర్పంచ్ వాసుదేవరెడ్డి, హుస్నాబాద్ డీఎం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోత్వరితగతిన బియ్యం సరఫరా చేయాలి

-రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసిన పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



కామారెడ్డి ,అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ అధ్యక్షతన బియ్యం సరఫరాపై రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డీఎం శ్రీకాంత్, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యం నిల్వలు, సరఫరా ప్రక్రియను సమీక్షించారు. బియ్యం పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకుండా, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా త్వరితగతిన బియ్యం సరఫరా చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. బియ్యం సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను కలిసిన పౌర సరఫరాల శాఖ డైరెక్టర్

కామారెడ్డి ,అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఐఏఎస్, శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేశారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో పారామెడికల్ కోర్సులకు 60 సీట్లు

-పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

కామారెడ్డి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రభుత్వ వైద్య కళాశాల కామారెడ్డి లో పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ వాల్యా ఒక ప్రకటన విడుదల చేశారు. మెడికల్ కళాశాలలో డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ లో 30 సీట్లు, డిప్లొమా ఇన్ ఎకో కార్డియోగ్రఫీలో 30 సీట్లు ఉన్నట్టు తెలిపారు. ఈనెల 24 నుండి 31 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు పూర్తి చేసిన తర్వాత జిరాక్స్ కాపీ, దరఖాస్తు ఫారం, అవసరమైన ధ్రువపత్రాల ప్రతులను మెడికల్ కళాశాల కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాల కోసం తెలంగాణ పారామెడికల్ బోర్డు అధికారిక వెబ్ సైట్ http://www.tgpmb.telangana.gov.in ను సందర్శించాలన్నారు.మ్యాప్‌లు చూడండి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

చోరీకి పాల్పడ్డ ముగ్గురి అరెస్ట్



కామారెడ్డి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తాళం వేసి ఉన్న ఓ వృద్ధురాలి ఇంట్లో చోరీకి పాల్పడిన ముగ్గురిని కామారెడ్డి జిల్లాబిచ్కుంద పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు బిచ్కుంద ఎస్సై రాజు మీడియాకు వివరాలు వెల్లడించారు. బిచ్కుంద గ్రామానికి చెందిన సుంకరి సాయవ్వ ఈ నెల 14న బంధువుల ఇంట్లో కార్యక్రమానికి వెళ్లారు. ఇంటికి తాళం ఉండటాన్ని గమనించిన నిందితులు ఈనెల 18వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి, పెట్టెలో దాచిన రూ.15 వేల నగదును అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల పరిశీలన, స్థానిక సమాచారం ఆధారంగా పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం బిచ్కుంద పోలీసులు రాజూళ్ల చౌరస్తా, పరమేశ్వర థియేటర్ సమీపంలో గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు చోరీకి పాల్పడినట్లు వెల్లడైంది. అరెస్టయిన నిందితులు బాన్సువాడకు చెందిన దాసరి తిరుపతి, బిచ్కుందకు చెందిన చౌహాన్ అర్జున్, చౌహాన్ సురేష్ గా గుర్తించారు. నిందితులు మద్యానికి అలవాటుపడి డబ్బుల కోసం చోరీకి పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి చోరీకి ఉపయోగించిన ఇనుప రాడ్ తో పాటు చోరీ చేసిన నగదులో మిగిలిన రూ.12వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బాన్సువాడలో కలకలం

-యువతిపై ఇద్దరు మైనర్ల దాడి!

కామారెడ్డి, అక్టోబర్ 24 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వద్ద యువతిపై ఇద్దరు మైనర్లు దాడికి పాల్పడినట్లు సమాచారం. శుక్రవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కాలనీలో నివాసం ఉంటున్న 17 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురు మద్యం సేవించి వస్తున్న క్రమంలో అదే ప్రాంతానికి వస్తున్న ఓ యువతిపై వెనుక నుంచి దాడి చేసినట్లు సమాచారం. వారిలో ఒకరు యువతి ముఖాన్ని చేతులతో పట్టుకోగా, మరొకరు దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. దీంతో యువతి కేకలు వేయడంతో అప్రమత్తమైన స్థానికులు అక్కడికి చేరుకున్నారు. ఇద్దరు బాలురను పట్టుకుని దేహశుద్ధి చేసిన అనంతరం పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరినీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. యువతిపై దాడికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. యువతిపై లైంగిక దాడికి యత్నించారా? కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పోలీసుల విచారణ అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ 125 రోజులు పని పొందాలి

-వీబీజీ రామ్ జీ పథకంతో పేదలకు ఆర్థిక భరోసా

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

వీబీజీ రామ్ జీ పథకం ద్వారా జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులు పొందాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. పంటల దిగుబడి తగ్గడం, వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గే పరిస్థితుల్లో ఈ పథకం గ్రామీణ పేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలిపారు. కడెం మండలం కొండుకూరు గ్రామంలోని ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన జోన్--1 స్థాయి వీబీజీ రామ్ జీ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం



ఉన్నందున, జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ 125 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకం కింద చేపట్టే పనులకు కూలీ డబ్బులు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాల్లో నీటి సంరక్షణ, జలవనరుల అభివృద్ధి వంటి పనులను చేపట్టడం ద్వారా ఉపాధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత



ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజల వద్దకే వెళ్లి ఉపాధి పనులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీపీఓ శ్రీనివాస్, ఇంజినీరింగ్ అధికారులు సందీప్, తుకారాం, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.

-రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం.

-ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల పాటు వైద్య చికిత్స.

- క్లెయిమ్‌ల పరిష్కారం, ఆసుపత్రులకు చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు.

-ప్రజల్లో పథకంపై విస్తృత అవగాహన కల్పించాలి.

అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించి, ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించడంతో పాటు, చికిత్స ఖర్చుల చెల్లింపులు, కేసుల ధ్రువీకరణ, క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో పీఎం రాహత్ పథకం అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఎం రాహత్ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల పాటు ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించాలని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు



ఆసుపత్రుల్లో నమోదయ్యే రోడ్డు ప్రమాద కేసులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. బాధితుల వివరాల ధ్రువీకరణ కోసం ఆసుపత్రుల నుంచి వచ్చే అభ్యర్థనలపై పోలీసులు వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. వాహనం బీమా పరిధిలో ఉన్న సందర్భాల్లో నిబంధనల ప్రకారం బీమా సంస్థల ద్వారా చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రులకు సంబంధించిన చికిత్స ఖర్చుల క్లెయిమ్‌లను జిల్లా కలెక్టర్లు సంబంధిత పోర్టల్ ద్వారా క్రమం తప్పకుండా పరిశీలించి, నిబంధనల మేరకు ఆమోదించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఆమోదించిన క్లెయిమ్‌లను తదుపరి చెల్లింపుల కోసం ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ పోర్టల్‌కు పంపించి, ఆసుపత్రులకు నిధులు సకాలంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర ఆరోగ్య ప్రాధికార సంస్థ నుంచి అందే క్లెయిమ్‌లను కూడా క్రమం తప్పకుండా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. నెక్ట్‌జెన్ ఎం-పరివాహన్ మొబైల్ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారాన్ని నమోదు చేయడం, పీఎం రాహత్ పథకం కింద క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా రోడ్డు భద్రతా కమిటీలో జాతీయ సమాచార కేంద్రం జిల్లా సమాచార అధికారిని సభ్యుడిగా చేర్చి, పథకం అమలుకు అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని ఆదేశించారు. జిల్లా మేజిస్ట్రేట్ బాధ్యతల బదిలీ సమయంలో సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో అధికారిక ఇ-మెయిల్ చిరునామా, మొబైల్ నంబర్ వివరాలను



తప్పనిసరిగా నవీకరించాలని పేర్కొన్నారు. పథకానికి సంబంధించి ప్రజల నుంచి అందే ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ నియమించిన ఫిర్యాదుల పరిష్కార అధికారి పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కేసుల ధ్రువీకరణ, క్లెయిమ్‌ల ఆమోద ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. బాధితులకు చికిత్సలో ఎలాంటి జాప్యం జరగకుండా, అనవసరంగా ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ చేసే పరిస్థితులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం సమీక్షిస్తూ, అర్హులైన బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందేలా, ఆసుపత్రులకు చికిత్స ఖర్చుల చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పీఎం రాహత్ పథకం అమలుపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా, కేసుల నమోదు, బాధితుల వివరాల ధ్రువీకరణ, క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పథకం ద్వారా అర్హులైన ప్రతి బాధితుడికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పద్మావతి, డిపిఓ అనూష, జిల్లా రవాణా శాఖ అధికారి భూషిత్ రెడ్డి, డి ఆర్ ఎం బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

-యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

-మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం, నీటి వనరుల లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వాతావరణం, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాలపై ఆధారపడి సాగు చేసే రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకోకుండా అధిక నీటి అవసరమయ్యే వరి పంటను సాగు చేయడం వల్ల పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు.

వరి పంటకు అధిక నీరు అవసరమవుతుంది. నీటి వనరుల్లో తగినంత నీరు అందుబాటులో లేకపోతే పంట చివరి దశల్లో నీటి కొరత ఏర్పడి దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల నీటి భరోసా లేని భూముల్లో వరి సాగును నివారించి, తక్కువ నీటితో పండే శనగ, పెసర, మినుము, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులు తమ భూమి స్వభావం, నేలలో తేమ, విత్తే సమయం, నీటి లభ్యతను బట్టి పంటను ఎంపిక చేసుకోవాలి. ఆరుతడి పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, అధిక పెట్టుబడితో పంట నష్టపోయే ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు.

ఆరుతడి పంటల కాలపరిమితి, సాగు విధానం, నీటి అవసరాలు

1. శనగ ..

- పంట కాలపరిమితి: సుమారు 90--110 రోజులు.
- నేల: నీరు నిల్వ ఉండని, మంచి నీటి పారుదల గల మధ్యస్థ నల్లరేగడి నేలలు అనుకూలం.
- సాగు విధానం: నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు సిఫారసు చేసిన రకాలను విత్తుకోవాలి. కలుపు నివారణ, సరైన మొక్కల సాంద్రతపై శ్రద్ధ వహించాలి.
- నీటి అవసరం: నేలలో తేమను బట్టి వర్షాధారంగా సాగు చేయవచ్చు. అవసరమైతే పూత, కాయలు ఏర్పడే దశల్లో ఒకటి లేదా రెండు తేలికపాటి తడులు ఇవ్వవచ్చు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

2. పెసర ..

- పంట కాలపరిమితి: సుమారు 60--70 రోజులు.
- నేల: తేలికపాటి నుంచి మధ్యస్థ నేలలు, నీరు నిల్వ ఉండని భూములు అనుకూలం.
- సాగు విధానం: స్థానిక పరిస్థితులకు అనువైన, స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోవాలి. విత్తే సమయాన్ని వ్యవసాయ శాఖ సూచనల మేరకు నిర్ణయించాలి.
- నీటి అవసరం: సాధారణంగా తక్కువ నీటితో పండించవచ్చు. నేలలో తేమ సరిపోకపోతే పూత, కాయలు ఏర్పడే దశల్లో అవసరాన్ని బట్టి రక్షక తడి ఇవ్వాలి. అధిక నీటిని నివారించాలి.

3. మినుము

- పంట కాలపరిమితి: సుమారు 65--80 రోజులు.
- నేల: నీరు నిల్వ ఉండని, తగినంత తేమ కలిగిన నేలలు అనుకూలం.
- సాగు విధానం: అనుకూలమైన రకాలను ఎంచుకొని, సిఫారసు చేసిన విత్తన శుద్ధి పద్ధతులు పాటించాలి. కలుపు నివారణ, చీడపీడల పర్యవేక్షణ చేపట్టాలి.
- నీటి అవసరం: తక్కువ నీటితో సాగు చేయవచ్చు. దీర్ఘకాలిక వర్షాభావం ఏర్పడితే పూత, కాయలు ఏర్పడే దశల్లో అవసరాన్ని బట్టి ఒకటి లేదా రెండు రక్షక తడులు ఇవ్వాలి.

4. పొద్దుతిరుగుడు...

- పంట కాలపరిమితి: సుమారు 90--110 రోజులు.
- నేల: నీరు నిల్వ ఉండని, మంచి నీటి పారుదల గల నేలలు అనుకూలం.
- సాగు విధానం: నాణ్యమైన, స్థానిక పరిస్థితులకు అనువైన విత్తనాలను ఎంచుకొని సరైన దూరంలో విత్తాలి. కలుపు నివారణతో పాటు పంటలో తేమను సంరక్షించాలి.



- నీటి అవసరం: పప్పుధాన్యాలతో పోలిస్తే కొన్ని పరిస్థితుల్లో ఎక్కువ తడులు అవసరం కావచ్చు. నీటి లభ్యతను బట్టి మొలక దశ, పుష్పించే దశ, గింజలు నిండే దశల్లో అవసరమైన నీటిని అందించాలి. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి.

రైతులకు మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి

రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. నీటి లభ్యతపై భరోసా లేని భూముల్లో వరి సాగు చేపట్టి అధిక పెట్టుబడిని ప్రమాదంలోకి నెట్టవద్దు. తక్కువ నీటి అవసరమయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రోత్సహించి, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి. పంట ఎంపికలో మార్కెట్ అవకాశాలు, విత్తనాల లభ్యత, సాగు ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు

విద్యార్థులే దేశానికి నిజమైన సంపద

-బాలల హక్కులపై అవగాహన సదస్సులో
మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య

తెలంగాణ పత్రిక పలిగొండ మండలం అక్టోబర్ 24 :



జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ (ఎంఎల్ఎస్సీ) రామన్నపేట ఆధ్వర్యంలో బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులే తల్లిదండ్రులకు, దేశానికి నిజమైన సంపద అని అన్నారు. బాలల హక్కులను పరిరక్షిస్తూ, వారికి నాణ్యమైన విద్య అందించినప్పుడే వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల హక్కులను గుర్తించి, వారి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ప్యానెల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన, డ్రగ్స్, గంజాయి దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి టి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, లీగల్ సర్వీసెస్ ప్రతినిధి కురిమేటి యాదయ్య, మోత్కూరు మున్సిపల్ కౌన్సిలర్ మొగుళ్ల అనురాధ పాల్గొన్నారు. జెడ్పీహెచ్ఎస్ సీపీఓ ఏ. భవాని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. ఉమేష్ చంద్ర, ఏఏపీసీ చైర్మన్ చుక్క విజయ, ఉపాధ్యాయులు, మోత్కూరు పోలీసు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హైతాబాద్‌లో భూ వివాదం.. ఇరువర్గాల మధ్య ఘర్షణ

-హత్యాయత్నం కేసులో తొమ్మిది మంది అదుపులోకి.. కార్లు, బైక్, కత్తి సహా పలు వస్తువులు స్వాధీనం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)



భూ వివాదం నేపథ్యంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ హత్యాయత్నానికి దారితీసిన ఘటన షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి షాబాద్ పోలీసులు తొమ్మిది మంది నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి వాహనాలు, ఆయుధాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైతాబాద్ గ్రామంలోని సర్వే నంబర్ 202లో ఉన్న భూమితో పాటు ఇతర భూములకు సంబంధించి రెండు వర్గాల మధ్య చాలాకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 23న గ్రామంలోని మసీదులో చర్చల కోసం ఇరువర్గాలు సమావేశమయ్యాయి. ఈ సమయంలో వివాదం ముదిరి ఘర్షణకు దారితీసింది. చాంద్ పాషా, ఆయన కుమారులు సోహెల్, ఫైజల్‌పై దాడి చేసేందుకు కొందరు ముందస్తు ప్రణాళికతో వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్‌పై ఆయుధాలతో అక్కడికి చేరుకుని దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ముజఫర్ ఉద్దీన్ ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఘర్షణ సందర్భంగా వాహనాలు కూడా ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన షాబాద్ పోలీసులు తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో నిర్వహించిన విచారణలో భాగంగా రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, రెండు క్రికెట్ బ్యాట్‌లు, ఒక కత్తి, పలు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. భూ వివాదాల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని షాబాద్ పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ అధికారులు వెల్లడించారు.

కోదాడలో రేపు TJWA ఆత్మీయ సమ్మేళనం

-జర్నలిస్టులకు శిక్షణ తరగతులు.. సీనియర్లకు ఘన సన్మానం

సూర్యాపేట । తెలంగాణ పత్రిక । అక్టోబర్ 24 । జిల్లా స్టాఫ్ రిపోర్టర్ భట్టు సంతోష్ తోళా నాయక్



కోదాడ: జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన నైపుణ్యాల పెంపు, హక్కుల పరిరక్షణ, ఐక్యత లక్ష్యంగా తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (TJWA) ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం, శిక్షణ తరగతులను ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. అక్టోబర్ 25న ఉదయం 10 గంటలకు కోదాడలోని వేమూరి సుధాకర్ (ఈఆర్ఎస్) ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. జర్నలిజంలో వస్తున్న మార్పులు, ఆధునిక సాంకేతికత వినియోగం, వృత్తిపరమైన బాధ్యతలు, వార్తా సేకరణలో పాటించాల్సిన పద్ధతులపై జర్నలిస్టులకు అవగాహన కల్పించను న్నారు. సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను యువ జర్నలిస్టులకు పరిచయం చేస్తూ మార్గదర్శకత్వం అందించనున్నారు.

ప్రముఖుల హాజరు

ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి, కోదాడ ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, డీఎస్పీ ఆర్. శ్రీనివాసరెడ్డి, సీఐ కె. శివశంకర్ నాయక్, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పార సీతయ్య ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే TUWJ-IJU ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అంబజ గౌడ్, కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పిడమర్తి గాంధీ తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొననున్నారు.

సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

ఈ సమ్మేళనంలో భాగంగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించనున్నారు. జర్నలిజంపై ఆసక్తి ఉన్న యువతకు సీనియర్ల అనుభవాల ద్వారా వృత్తిపరమైన మార్గదర్శకత్వం అందించనున్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వివిధ పత్రికలు, ప్రసార మాధ్యమాలకు చెందిన ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని TJWA జాతీయ అధ్యక్షుడు శెట్టి అశోక్, జాతీయ ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్, జాతీయ కోశాధికారి కాసీ అమృత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జె. కోలా కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 93989 51352, 90520 45435 వెబ్‌సైట్: www.tjwa.in

పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తించాలి



-చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

సూర్యాపేట । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



చిలుకూరు: పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ రూరల్ ఎస్ఐ మోహన్ పోలీసు శాఖ విధులు, నేర పరిశోధన, నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. నేరస్థులను గుర్తించే పద్ధతులు, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, మహిళలు, విద్యార్థులు, బాలల రక్షణలో పోలీసుల పాత్రను వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను గుర్తించడం, కేసులను త్వరితగతిన ఛేదించడంలో పోలీసులు అనుసరిస్తున్న విధానాలను విద్యార్థులకు తెలియజేశారు. పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ, వేలిముద్రల సేకరణ పరికరాల పనితీరు, నేరస్థుల సమాచార నిక్షిప్తం, నేర పరిశోధనలో వాటి ఉపయోగాలను వివరించారు. నేరాల నియంత్రణ, నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం

ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని ఎస్ఐ తెలిపారు. విధి నిర్వహణలో ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. అమరవీరుల త్యాగాలకు ఘన నివాళులర్పిస్తూ, వారి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసుల విధులు, త్యాగాలు, ప్రజల భద్రత కోసం వారు అందిస్తున్న సేవలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు రోజుల క్రితం విద్యుత్ షాక్ కు గురై హైదరాబాద్ లోహాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పరిశుద్ధ కార్మికునికి ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక



వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీలో పనిచేసే పారిశుద్ధ కార్మికుడు అంకమోనుకుంట గ్రామానికి చెందిన రమేష్ విద్యుత్ షా క్ కుగురై హైదరాబాద్ హాస్పిటల్లో లో చికిత్స పొందుతున్న ఈ విషయం తెలుసుకున్న గుండ్లపల్లి శ్రీనివాస్ రెడ్డి , ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో కనుక్కొని రమేష్ ను పరామర్శించారు. వైద్య ఖర్చులకు తక్షణ సాయం క్రింద 10000/ రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు శ్రీనివాస్ రెడ్డి తో పాటు మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్ కూడా పరామర్శించారు..

ఎల్ ని నో, ఎస్ ఐ ఆర్ అంశాలపై జరిగిన సమావేశంలో పాల్గొన్న షబ్బీర్



కామారెడ్డి, అక్టోబర్ 24 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావం, ఎస్ ఐ ఆర్‌అంశాలపై ప్రజా భవన్ లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యే లతో కలిసి సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. యువతకు పిలుపు

-నశా ముక్త్ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

-బీఏఎం డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన, యూత్ పార్లమెంట్ కార్యక్రమం

ంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)



మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని 9వ వార్డు కౌన్సిలర్ అశోక్ కుమార్ ప్యాట్ పిలుపునిచ్చారు. పట్టణంలోని బీఏఎం డిగ్రీ కళాశాలలో మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్‌పై అవగాహన, యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యంగా మాట్లాడారు. ఈ సందర్భంగా అశోక్ ప్యాట్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. క్షణికమైన మత్తు కోసం విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలు, సామాజిక సేవలో రాణించాలని కోరారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. డ్రగ్స్ అక్రమ విక్రయాలు, రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రణయ్ కుమార్, సూర్యప్రకాశ్, కళాశాల నిర్వాహకులు విజయ్, మై భారత్ కోఆర్డినేటర్ మహేష్, బీజేవైఎం నాయకుడు దాదే మహేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ దినపత్రిక అక్టోబర్ 24:



సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయి ంచిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి 2024-25, అలాగే 2025-26 ఖరీఫ్, యాసంగి సీజన్ సీఎంఆర్ డెలివరీ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులుతో కలిసి జిల్లా శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి.. సీఎంఆర్ డెలివరీ చేయించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కచ్చితంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తనూజ, డీఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

వృద్ధురాలి ఇంట్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-ముగ్గురు నిందితుల అరెస్ట్..

రూ.12 వేల నగదు స్వాధీనం



తెలంగాణ పత్రిక, అక్టోబర్ 24 కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా బిచ్కుందలో వృద్ధురాలి ఇంట్లో జరిగిన చోరీ కేసును పోలీ సులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి చోరీ సొత్తులో మిగిలిన రూ.12 వేల నగదుతో పాటు నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన బిచ్కుంద పోలీసులను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు. ఈ వివరాలను బిచ్కుంద పోలీస్ స్టేషన్ అధికారి జి. రాజు వెల్లడించారు. ఇంటి తలుపులు పగలగొట్టి చోరీ బిచ్కుంద గ్రామానికి చెందిన సుంకరి సాయవ్వ ఈ నెల 14న బంధువుల ఇంట్లో జరిగిన కార్యక్రమానికి వెళ్లారు. ఆమె ఇల్లు ఖాళీగా ఉండటాన్ని గమనించిన నిందితులు చోరీకి పథకం వేశారు. ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి, పెట్టెలో దాచిన రూ.15 వేల నగదును అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బిచ్కుంద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ పర్యవేక్షణలో, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, పోలీస్ స్టేషన్ అధికారి రాజు ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించడంతో పాటు స్థానిక సమాచారం ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో అక్టోబర్ 23న సాయంత్రం బిచ్కుందలోని రాజూళ్ల చౌరస్తా, పరమేశ్వర థియేటర్ సమీపంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరి స్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు చోరీకి పాల్పడినట్లు వెల్లడైంది. అరెస్టయిన నిందితులు వీరే దాసరి తిరుపతి (33), బాన్సువాడ నివాసి. ఇతనిపై గతంలో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 దొంగతనం కేసులు ఉన్నాయి. చౌహాన్ అర్జున్ (29), బిచ్కుంద నివాసి. ఇతనిపై గతంలో బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు ఉన్నాయి. చౌహాన్ సురేష్ (34), బిచ్కుంద నివాసి. నిందితులు మద్యానికి అలవాటుపడి, డబ్బుల కోసం చోరీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వారి నుంచి చోరీకి ఉపయోగించిన ఇనుప రాడ్‌తో పాటు మిగిలిన రూ.12 వేల నగదును పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను అభినందించిన ఎస్పీ చోరీ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్టు చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, పోలీస్ స్టేషన్ అధికారి రాజు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు.

టీజీపీఎస్ పరీక్షా కేంద్రం ఏర్పాట్లను

క్షేత్రస్థాయిలో సమీక్షించిన పోలీస్ కమిషనర్

తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 రామగుండం :



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరిలో ఏర్పాటు చేసిన టీజీపీఎస్ పరీక్షా కేంద్రాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో చేపట్టిన భద్రతా చర్యలు,పోలీస్ బందోబస్తు, పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పా ట్లను కమిషనర్ సమీక్షించారు.పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పరీక్ష లకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.

భూసార పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం

-రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలి

-ఖేత్ బచావో అభియాన్‌లో వ్యవసాయ అధికారులు సూచనలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)



రైతులు భూసారాన్ని పరిరక్షిస్తూ, సాగు ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించేలా సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని చేవెళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు సూచించారు. షాబాద్ మండలం మాచనపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ భూసార ఆరోగ్య కార్డుల ఆధారంగా ఎరువులను సరైన మోతాదులో వినియోగించాలని తెలిపారు. సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు వివరించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఈ యాసంగి సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర కోరారు. అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా భూసార పరీక్షల ఆధారంగా సిఫారసు చేసిన మోతాదుల్లోనే వాడాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చకుండా నేలలో సేంద్రియ కర్బన శాతం పెరిగేలా నిర్వహణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని అధికారులు వివరించారు. ఈ విధానాలు దీర్ఘకాలంలో స్థిరమైన దిగుబడులు సాధించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి సర్పంచ్ బోడ రాధ, వ్యవసాయ విస్తరణ అధికారి బాబ్య నాయక్, ఉద్యాన విస్తరణ అధికారి బాలరామ్, రైతులు బిక్షపతి, రమేష్, కృష్ణయ్య, సత్యనారాయణ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేస్తూ భూసార పరిరక్షణపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

సిరిసిల్ల పట్టణ పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి
- అధికారులు, కౌన్సిలర్లతో కలిసి ప్రత్యేక పారిశుధ్య పనుల పర్యవేక్షణ
- పట్టణ నడిబొడ్డు గాంధీనగర్, సుభాష్ నగర్, నెహ్రూనగర్ ల మీదుగా ప్రవహిస్తున్న ప్రధాన మురికి కాలువ వెంట స్పెషల్ డ్రైవ్





రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:

సిరిసిల్ల పట్టణం ప్రతి ఒక్కరూ "నా ఊరి శుభ్రత నా బాధ్యత" అనే సిద్ధాంతాన్ని పాటిస్తూ సిరిసిల్లను పరిశు భ్రంగా ఉంచుకోవడంలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి కోరారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అధికారులు, కౌన్సిలర్లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ నుడి బొడ్డు నుండి ప్రధాన మురికి కాలువ వెంట పెరిగిన పిచ్చి మొక్కలను బహిరంగ ప్రదేశాలలో పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగిస్తూ మురికి కాల్వలను పూడిక తీస్తూ నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశు ధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్, సుభాష్ నగర్, గాంధీనగర్ లా మీదగా ప్రవహిస్తున్న ప్రధాన మురికి కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మురికి సిల్ట్ ను, కాల్వ వెంట పెరిగిన పిచ్చి మొక్కల పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టినట్టు తెలిపారు. మురికి కాలువలలో బహిరంగ ప్రదేశాలలో చెత్తను పడవేయకుండా తమ ఇంటి నుండి, వ్యాపార సముదాయాల నుండి ఉత్పత్తి అయ్యే చెత్తను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తడి, పొడి, సానిటరీ, ప్రమాదకరమైన చెత్తలుగా విభజిం చి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందిం చాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసే వారిని గుర్తించి పురపాలక సంఘం ద్వారా వారికి జరిమానా లు విధిస్తామని అన్నారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో అధికారులతో కలిసి ప్రధాన మురికి కాలువ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించి కాలువలోని శిల్టు తొలగించేలా చేపట్టా ల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఆత్మకూరు మైనర్ బాలిక మృతి కేసులో 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

-ప్రేమ పేరుతో వేధింపులే బాలిక మృతికి కారణమని కేసు నమోదు

-వివరాలు వెల్లడించిన సూర్యాపేట రూరల్ సీఐ జి. రాజశేఖర్

సూర్యాపేట । తెలంగాణ పత్రిక । అక్టోబర్ 24 । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



ఆత్మకూరు (ఎస్) పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక మృతి కేసులో పోలీసులు వేగంగా స్పందించి, 24 గంటల్లో నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. రాజశేఖర్ వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధింపులకు గురిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వేధింపులు భరించలేక బాలిక ఈ నెల 22వ తేదీ రాత్రి మృతిచెందినట్లు కేసు నమోదైంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఏపూర్ తండాకు చెందిన వాంకుడోతు నరేశ్‌ను అక్టోబర్ 24వ తేదీన అరెస్ట్ చేసి, తదుపరి చట్టపరమైన చర్యల్లో భాగంగా రిమాండ్‌కు పంపించినట్లు సీఐ జి. రాజశేఖర్ తెలిపారు. సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. నిందితుడి అరెస్ట్, కేసు దర్యాప్తు ప్రక్రియలో ఆత్మకూరు (ఎస్) ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడటం తీవ్రమైన నేరమని, మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పోలీసులు స్పష్టం చేశారు.

తక్కువ ఖర్చుతో ఇల్లు.. ప్లాస్టింగ్ అవసరం లేని నిర్మాణం!

-ఇందిరమ్మ ఇళ్లకు ఇంటర్‌లాకింగ్ మట్టి ఇటుకల సాంకేతికత

-గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజినీరు రవి







నంగునూరు, అక్టోబరు 24,(తెలంగాణ పత్రిక):

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తక్కువ ఖర్చుతో, ప్లాస్టరింగ్ అవసరం లేకుండా ఇళ్లను నిర్మించుకునేందుకు నూతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చామని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజినీరు రవి తెలిపారు. ఇంటర్‌లాకింగ్ మట్టి ఇటుకలతో ఇళ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా నిర్మాణ వ్యయాన్ని తగ్గించుకోవచ్చని ఆయన వివరించారు. మండలంలోని కొండంరాజు పల్లిలో ఈ నూతన సాంకేతికతతో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని రవి పరిశీలించారు. ఇంటి నిర్మాణ తీరును పరిశీలించి, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. తక్కువ ఖర్చుతో ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకొచ్చిన లబ్ధిదారులను అభినందించారు. సాధారణంగా ఇళ్ల నిర్మాణంలో గోడల నిర్మాణం అనంతరం ప్లాస్టరింగ్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇంటర్‌లాకింగ్ మట్టి ఇటుకల సాంకేతికతలో ప్రత్యేక ఆకృతితో తయారు చేసిన ఇటుకలను ఒకదానితో మరొకటి అమర్చుతూ గోడలను నిర్మించవచ్చు. దీనివల్ల నిర్మాణంలో కొన్ని అదనపు పనులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫలితంగా ఇళ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చును నియంత్రించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే లబ్ధిదారులు అందుబాటులో ఉన్న నూతన నిర్మాణ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని రవి సూచించారు. తమ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా, నిర్మాణ నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ ఇంటర్‌లాకింగ్ మట్టి ఇటుకల పద్ధతిని పరిశీలించవచ్చని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ వ్యయంతో సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ఇటువంటి నూతన సాంకేతిక పద్ధతులు ఉపయోగ పడతాయని తెలిపారు. నిర్మాణానికి ముందు మట్టి ఇటుకల నాణ్యత, గోడల బలం, స్థానిక పరిస్థితులకు అనుకూలత వంటి అంశాలను పరిశీలించి, సంబంధిత ఇంజినీర్ల సలహాలతో పనులు చేపట్టాలని సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
ఆదివారం
అక్టోబర్ 25 2026
కరీంనగర్

మానేరు తీరాన సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్ర మహత్యం



-కాకతీయుల కాలం నాటి స్వయంభూ కేశవనాథుడి సుదీర్ఘ ఆధ్యాత్మిక ప్రయాణం తెలంగాణ తిరుమల విశిష్ట చరిత్ర

(తెలంగాణ పత్రిక) విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ

జీవనది మానేరు ఒడ్డున ప్రాచీన కాలంలో శిరిశాల అనే పవిత్ర నామంతో విలసిల్లిన నేటి సిరిసిల్ల పట్టణం శతాబ్దాలనాటి ఆధ్యాత్మిక వైభవానికి ఆధ్యాత్మిక సాంస్కృతిక విశిష్టతలకు నిలయంగా భాసిల్లుతోంది. సుమారు ఎనిమిది వందల సంవత్సరాల క్రితం దక్షిణ భారతదేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పరిపాలించిన గొప్ప రాజవంశమైన కాకతీయుల సువర్ణ పాలనా కాలంలో ఈ ప్రాంతమంతా దట్టమైన అటవీప్రాంతంగా విలసిల్లేది. ఆ గహనాంతరంలో ప్రకృతి రమణీయతల నడుమ లక్ష్మీపతియైన శ్రీమహావిష్ణువు కేశవనాథ స్వామిగా స్వయంభువుగా ఆవిర్భవించి పూజలందుకున్నాడు. ఆ దట్టమైన అడవిలో విశాలమైన మహావృక్షాల ఆకుల గలగల శబ్దాలు వివిధ రకాల పక్షుల మధుర కిలకిలరావాలు నిర్మలంగా ప్రవహించే జీవనది మానేరు అలల సవ్వడి తప్ప మరే ఇతర శబ్దము వినపడేది కాదు. అటువంటి అత్యంత ప్రశాంతమైన రమణీయ వాతావరణంలో స్వయంభూ కేశవనాథ స్వామివారు దివ్యమంగళ రూపంలో కొలువై భక్తులకు అభయ ప్రధానం చేసేవారు. ఆ కాలంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే నిరుపేద రైతులు తాము అహోరాత్రులు శ్రమించి పండించిన పంట చేతికొచ్చిన ప్రతీసారి మొదటి గుప్పెడు ధాన్యాన్ని అత్యంత భక్తిప్రపత్తులతో స్వామివారి దివ్య చరణారవిందాల వద్ద సమర్పించి తమ కృతజ్ఞతలను చాటుకునేవారు. తమ పొలాల్లో పంటలు సమృద్ధిగా పండాలన్నా తమ కుటుంబాలు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలన్నా ఆ కేశవనాథ స్వామివారి అపార కరుణాకటాక్షాలే కారణమని ఆనాటి ప్రజలు గాఢంగా విశ్వసించేవారు. పంటలను పండించే ప్రకృతి శక్తులకు స్వామివారి దివ్య కృపకు నడుమ ఉన్న ఈ పవిత్రమైన బంధం తరతరాలుగా ఈ ప్రాంత రైతులలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. కాలచక్రం నిరంతరం తిరుగుతూ వచ్చింది రాజవంశాలు మారాయి రాజ్యాల సరిహద్దులు మారాయి అనేక పరిపాలనా మార్పులు సంభవించాయి కానీ మానేరు తీరంలో వెలిసిన కేశవనాథునిపై ఆనాటి జానపదులకు భక్తులకు ఉన్న అచంచలమైన విశ్వాసం మాత్రం ఎన్నడూ రవంతైనా మారలేదు. అయితే కాలక్రమంలో సంభవించిన అనేక చారిత్రక పరిణామాల మధ్య క్రీస్తు శకం పద్దెనిమిది వందల ఇరవై ఆరు వత్సరంలో జరిగిన ఒక దండయాత్ర కారణంగా ఈ పవిత్ర ఆలయ ప్రాంగణం తీవ్ర నష్టానికి గురైంది. ఆ దండయాత్ర సమయంలో ఆలయంలోని పవిత్రమైన మూలవిరాట్ కేశవనాథ స్వామివారి విగ్రహం ధ్వంసమైంది. కళ్లముందే తమ ఆరాధ్య దైవమైన స్వామివారి దివ్యమంగళ విగ్రహం ధ్వంసమవడం చూసి ఆనాటి భక్తులు స్థానిక ప్రజలు తీవ్ర మనోవేదనకు గురై కన్నీరుమున్నీరయ్యారు. ఆ ఘోర కలికాలాన్ని తలచుకుని భక్తుల గుండెలు పగిలిపోయినప్పటికీ వారు అధైర్యపడకుండా విశ్వాసాన్ని వీడకుండా ఆలయ ప్రాంగణాన్ని వదలకుండా కాపాడుకున్నారు. తమ పూర్వీకుల నాటి నుండి తరతరాలుగా వస్తున్న పవిత్ర పూజా సంప్రదాయాలను ధర్మాన్ని నిలబెట్టుకోవడం కోసం ధ్వంసమైన ఆనాటి ప్రాచీన కేశవనాథ స్వామి విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలోని వాహన శాలలో అత్యంత భద్రంగా భక్తిశ్రద్ధలతో స్థాపించి కాపాడుకున్నారు. చారిత్రక ఆధారంగా నిలిచిన ఆనాటి ప్రాచీన కేశవనాథ స్వామి విగ్రహం ఈనాటికీ ఆ ఆలయ వాహన శాలలోనే సజీవ సాక్ష్యంగా భక్తులకు దర్శనమిస్తూ నాటి భక్తి వైభవాన్ని గుర్తుచేస్తోంది. స్వామివారి భౌతిక రూపం మారవచ్చు గాక కానీ ఆయనపై ఉండే నిశ్చల భక్తి ప్రపత్తులు విశ్వాసం మాత్రం ఏనాటికీ మారవు అని నాటి భక్తులు తమ ఆచరణ ద్వారా నిరూపించారు. ఆ చారిత్రక ఘట్టం తర్వాత ఈ పవిత్ర దివ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంగా భక్తుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంది. శ్రీదేవి భూదేవి సమేతుడై నవమోహన రూపంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారు భక్తుల కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే ప్రత్యక్ష దైవంగా భాసిల్లుతున్నారు. స్థానిక భక్తులతో పాటు అనేక ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఇక్కడ స్వామివారిని దర్శించుకుని తమ మానసిక బాధల నుండి నివారణ పొందుతున్నారు. సుదూర ప్రాంతంలో ఉన్న తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రానికి వెళ్లలేని వేలాదిమంది నిరుపేద భక్తులకు ఈ సిరిసిల్ల మానేరు తీరంలో వెలిసిన వేంకటేశ్వరుడే సాక్షాత్తు ఏడుకొండలవాడిగా మారి అభయ ప్రదానం చేస్తున్నాడు. అందుకే ఈ పుణ్యక్షేత్రాన్ని తెలంగాణలోని అబాలగోపాలం ఎంతో భక్తితో ప్రేమతో తెలంగాణ తిరుమల అని పవిత్రంగా పిలుచుకుంటారు. తిరుమల కొండలలో లభించే ఆధ్యాత్మిక ప్రశాంతత దివ్యానుభూతి మానేరు తీరాన ఉన్న ఈ ఆలయంలో అడుగుపెట్టిన ప్రతి ఒక్క భక్తునికి కలుగుతుంది. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో ఈ సిరిసిల్ల పట్టణ రూపురేఖలే మారిపోతాయి. పట్టణమంతా ఆధ్యాత్మిక శోభతో రంగురంగుల విద్యుత్ కాంతులతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటుంది. ఆలయ ప్రాంగణమంతా ధూప దీప నైవేద్యాల సువాసనలతో వేదమంత్రాల ఘోషతో మార్మోగుతుంది. వేదపండితుల ఆమ్నాయ ఘోషల నడుమ మంగళవాయిద్యాల సన్నాయి మేళాల నడుమ ధ్వజారోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల కాలంలో ప్రతిరోజూ రాత్రివేళల్లో శేష వాహనం గరుడ వాహనం హంస వాహనం అశ్వ వాహనం సింహ వాహనం గజ వాహనం వంటి దివ్య వాహనాలపై స్వామివారు అమ్మవార్లతో కలిసి పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దివ్యదర్శనమిస్తారు. భక్తులు తమ గృహాల ముందు రంగురంగుల ముగ్గులు వేసి దివ్య మంగళ హారతులు పడుతూ స్వామివారిని పూజిస్తారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన చివరి రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన విశాలమైన రథాలలో ఒకటైన దివ్య రథంపై స్వామివారిని అధిష్టింపజేసి ఆలయ వీధుల్లో రథోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆ రథోత్సవ సమయంలో భక్తులు వేలసంఖ్యలో పాల్గొని గోవిందా గోవిందా అంటూ చేసే దివ్య నామస్మరణలు మారుమోగుతూ ఆకాశాన్ని తాకుతాయి. ఆ దివ్య రథం తాళ్లను పట్టుకుని లాగే భక్తుల చేతుల్లో ఎవరు ధనికులో ఎవరు పేదలో ఎవరు ఏ కులస్తులో ఎవరు ఏ హోదాలో ఉన్నారో ఎవరికీ తెలియదు. చేనేత నేతన్నలు కష్టపడే రైతులు చదువుకునే విద్యార్థులు యువకులు మహిళలు వయోవృద్ధులు అందరూ ఏకమై ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఒకే కుటుంబంగా మారి గోవింద నామస్మరణ చేస్తూ స్వామివారి దివ్య రథాన్ని లాగుతారు. మానవతా సంబంధాలకు సామాజిక సమరసతకు ఐక్యతకు ఈ ఆలయ రథోత్సవం నిలువుటద్దంగా నిలుస్తుంది. భౌగోళికంగా ఆధ్యాత్మికంగా కూడా ఈ క్షేత్రానికి విపరీతమైన ప్రాధాన్యత ఉంది. సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి కేవలం పన్నెండు కిలోమీటర్ల అతిసమీప దూరంలోనే దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దివ్యక్షేత్రం కొలువై ఉంది. అలాగే ఇక్కడికి సుమారు ముప్పై కిలోమీటర్ల దూరంలో భక్తుల అభయహస్తుడు శక్తిస్వరూపుడైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి దివ్యక్షేత్రం విలసిల్లుతోంది. ఈ జగద్విఖ్యాత పుణ్యక్షేత్రాల త్రివేణి సంగమం నడుమ సిరిసిల్ల మానేరు తీరాన వెలిసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం ఒక ప్రశాంతమైన ఆధ్యాత్మిక దివ్య రత్నంలా ఎల్లవేళలా వెలుగులు విరజిమ్ముతోంది. కాలం వేగంగా మారుతున్నప్పటికీ మానేరు నది నీళ్లు నాటిలాగే ప్రశాంతంగా నిరంతరం ప్రవహిస్తూనే ఉన్నాయి. ప్రతిరోజూ సాయంత్రం కాగానే గర్భగుడిలో వెలిగే దివ్య దీపాల వెలుగులు ప్రసరించి శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దివ్య ముఖమండలాన్ని మెరిపిస్తుంటే ఎనిమిది వందల సంవత్సరాల నాటి సుదీర్ఘ ఆధ్యాత్మిక ప్రయాణం భక్తి వైభవం ఒక్క క్షణంలో భక్తుల కళ్లముందు సాక్షాత్కరిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ దివ్య పుణ్యక్షేత్రం నాటి కాకతీయుల కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు భక్తుల మనస్సులలో ఆధ్యాత్మిక దీపికగా నిరంతరం వెలుగులు విరజిమ్ముతూనే ఉంటుంది...

